# తనిఖీలు సక్రమంగా నిర్వహించాలి

**చెక్‌పోస్టును సందర్శించిన కలెక్టర్**



*గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఎస్ఎస్‌టి సిబ్బందితో ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పంపించాలని జిల్లా కలెక్టర్ శశాంక..

8లో..

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 17 అక్టోబర్ 2023 | 16 పేజీలు

## కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో

# కలపాలి

- పల్లాను గెలిపించండి.. జనగామ ప్రగతిని నేను చూపిస్తా
- బీఆర్ఎస్‌లో చేరిన పొన్నాల లక్ష్మయ్య









ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

వ్యవసాయానికి మూడుగంటల విద్యుత్ సరిపోతుందన్న కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలపాలని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా బీఆర్ఎస్‌పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ సోమవారం జనగామ జిల్లాకేంద్రంలో జనగామ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుకొరకు ప్రజా ఆశీర్వాద సభను జనగామలో నిర్వహించారు. ఈమేరకు సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగామకు మంచి గుర్తింపు ఉందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ నుంచి వద్దు అధికంగా..

**అణగారిన వర్గాల కోసం పాటు పడుతున్న వ్యక్తి సీఎం కేసీఆర్: పొన్నాల లక్ష్మయ్య**

**మీవల్లే మేం గెలుస్తున్నాం: మంత్రి దయాకర్ రావు**

2లో..

- నకిలీ మందులపై కరువైన నిఘా
- టెస్టుల పేరుతో కార్పొరేట్ ల్యాబుల నిలువు దోపిడి
- మామూళ్ల మత్తులో జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్

వివరాలు 16లో..

## హన్మకొండలో రెచ్చిపోతున్న....

# మెడికల్ మాఫియా



*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాన్ని కల్పిస్తున్నామని పాలకులు చెబుతున్నప్పటికి కార్పొరేట్ స్థాయిలో ఉన్న మెడికల్ ఏజెన్సీలు, ల్యాబ్ యజమానులు కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రజలను నిలువు దోపిడి చేస్తూ హన్మకొండ నగరంలో మెడికల్ మాఫియా రెచ్చిపోతున్నప్పటికి ఈ దోపిడిని నివారించాల్సిన సంబందిత జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నామమాత్రపు తనిఖీలు చేస్తూ మెడికల్ మాఫియా నుండి నెల నెల మామూళ్లు తీసుకుంటూ నకిలీ మందుల విక్రయం జరుగుతున్నప్పటికి, అధిక ధరలకు ఎంఆర్‌పి కంటే అధిక రేట్లకు అమ్ముతున్నప్పటికి సంబందిత అధికారి చూసిచూడనట్లు వ్యవహరిస్తుండటంతో హన్మకొండ నగరంలో సర్వత్రా...

## ఎన్నికల నియమావళిని పాటించాలి

**జిల్లా కలెక్టర్ శశాంక**



*మహబూబాబాద్, అక్టోబర్16, ప్రభాతవార్త*

ఎన్నికల నియమావళిని పాటిస్తూ జిల్లా ప్రింటింగ్ అండ్ పబ్లిషర్స్ ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి ఆయన మాట్లాడుతూ.. ప్రింట్, పబ్లికేషన్స్ యాజమాన్య ప్రతినిధులు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికలకు సంబందించిన కరపత్రాలు, ముద్రణలో ప్రింటింగ్ చేసేముందు కచ్చితంగా..

2లో..

## నోడల్ అధికారులకు శిక్షణ తరగతులు

**-జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన ఎన్నికల నోడల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విధులకు సంబంధించి ప్రత్యేక నోడల్ అధికారులు నియమించి ఇప్పటికే పలు అంశాలపై శిక్షన తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలలో...

16లో...

# కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలపాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

**మొదటి పేజి తరువాయి :** పండిస్తారని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అడిగిన అభివృద్ధి గెలిచిన నెలలోనే ప్రణాళికను ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. చేర్యాల ప్రజల కోరిక మేరకు చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుసైతం చేస్తానని తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడు కొంతమంది వచ్చి చిల్లర మాటలు చెబుతూ ప్రజలను అయోమయానికి గురిచేస్తారన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును సరైన దారిలో వినియోగించుకోవాలని, మనం వేసే ఓటు మన తలరాతను మారుస్తుందని, అభివృద్ధి కావాలనే వారు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. జనగామ ప్రాంతంలో ఎప్పుడూ నీటికొరత, కరువు లేకుండా ఉండేందుకు కాళేశ్వరంతోపాటు దేవాదుల నీరు అందుబాటులో



ఉందని తెలి పారు. నదిలో నీరు ఉన్నా ఉండకున్నా జనగామలోని అన్ని చెరువుల్లో నీరు ఉంటుందని, ఒకప్పుడు జనగామలో నీరు లేక తిండి లేక అనేక ఇబ్బందులు పడేవారని ఇప్పుడు ఆ సమస్యలు లేకుండా పోయాయని ప్రత్యేకంగా తెలిఆరు. కేసీఆర్ ఉన్నంత వరకు ఏ సంక్షేమం ఆగదని, ప్రజల వద్దకే ప్రభుత్వం వెల్లుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడ చూసినా తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందని అన్నారు. ఎక్కడచూసినా ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలియచేశారు. భవిష్యత్‌లో జనగామ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఐటీ పారిశ్రామికంగా జనగామ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటైన తరువాత ఆర్థికనిపుణులను పిలిపించి రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు రచించినట్లు తెలిపారు. ఈమేరకు జరిగిన సభలో కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన పొన్నాల లక్ష్మయ్య సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరా కేసీఆర్ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే బీజేపీ నాయకురాలు, జనగామ కౌన్సిలర్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి తోపాటు కౌన్సిలర్ బి.శ్రీను, మరికొందరు బీఆర్ఎస్ కండువాను కప్పుకున్నారు.



**- మీవల్లే మేం గెలుస్తున్నాం..: మంత్రి దయాకర్‌రావు**

ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఒకప్పటి కరువు ప్రాంతం ఇప్పుడు సస్యశ్యామలం అయ్యిందని, మిషన్ కాకతీయ పథకంతో చెరువులు బాగుపడి నీటితో నిండి కలకల లాడుతున్నాయని, అడుగంటిన భూగర్భజలాలు పెరిగా యన్నారు. సాగునీటితో అత్యధికంగ పంటలు పండుతున్నాయని, ఇంటింటికి నల్లాల ద్వారా మంచినీరు అందుతుందన్నారు. మెడికల్ కాలేజీ ఏర్పడిందని, జిల్లా వైద్యశాల, ప్రసూతి కేంద్రం వచ్చాయని, విద్య, వైద్యం ఆరోగ్యం సాగు నీరు, మంచినీరు, రోడ్లు అన్ని అభివృద్ధి సంక్షేమ రంగాలలో జనగామ అగ్రగామిగా నిలిచింద న్నారు. జనగామ జిల్లాలోని మూడు నియోజక వర్గాలు గెలిచి వస్తామని, మిమ్మల్ని హ్యాట్రిక్ సీఎంగా నిలుపుతాం అని, మీ ముఖం చూసే మాకు ఓట్లు, మీ వల్లే మేం గెలుస్తున్నామని, మీరు చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్తుందని మీ ఆశీర్వాదం ఉండాలని, మీవల్లే ప్రజలు మమ్ములను ఆదరిస్తున్నారన్నారు.





అదేవిధంగా అనుభవజ్ఞుడైన పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరడం మంచి పరిణామం అన్నారు. మేమందరం కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిస్తామని దయాకర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నామీద నమ్మకంతో జనగామ అభ్యర్థిగా వెళ్లమనప్పుడు మండలాలకు వెళ్లినప్పుడు అందరూ నాయకులు కార్యకర్తలు తనను ఆశీర్వ దించారని, వారి ఆశీర్వాదం, ప్రేమ, నమ్మకం, నామీదకాదని, బీఆర్ఎస్ పార్టీమీద కేసీఆర్ మీద అన్నారు. కేసీఆర్ నమ్మకంతో ఇక్కడికి పంపించారని అందరూ కూడా తనను అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వ దించాలని ఈసందర్భంగా పల్లారాజేశ్వర్‌రెడ్డి కోరారు.

**- అణగారినవర్గాలకోసం పాటుపడుతున్న వ్యక్తి సీఎంకేసీఆర్..: పొన్నాల లక్ష్మయ్య**

జనగామలో నిర్వహించిన బీఆర్ఎస్‌పార్టీ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పీసీసీ మాజీ



అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య చేరారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ పొన్నాల లక్ష్మయ్యకు పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు, ఎన్నికల తరువాత రాజకీయ పార్టీలు ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ఒకసారి విశ్లేషిస్తే తాను 45సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉండి అవమానానికి అవహేళనకు గురయ్యా నన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడు మాసాల్లో సకలజనుల సర్వే చేయించి దేశానికి స్ఫూర్తిదాయకమై ఈరోజు ఆ కులగణనమీద రాజకీయపార్టీలు ఎన్నికలు ఉన్నాయనే నేపథ్యంలో మాత్రమే ముందుకు తీసుకవచ్చాయని ఆయన పరోక్షంగా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. జనగామ అసెంబ్లీ నియోజక వర్గంలో ఏడు రిజర్వాయర్లను నిర్మించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. బలహీనవర్గాలను అణగారిన వర్గాలను అణచివేస్తూ అవమానిస్తూ మోసం చేస్తూ అధికారం సంపాదించుకోవాలనే ఎత్తుగడలకు ధీటుగా సీఎం కేసీఆర్ కృషిచేసిన నేపథ్యం ఒకటన్నారు. చేస్తున్న అభివృద్ధి, అణగారిన వర్గాల కోసం కేసీఆర్ పాటు పడుతున్నారని, ఇందుకుగాను ఒక చారిత్రక అవసరాన్ని మనం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావును మూడవ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## కార్మికుల హక్కుల కోసం సంఘాలు అవసరం

**..రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్**

*ఖిలా వరంగల్ అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

కార్మిక హక్కులతో కార్మికులు పోరాటం చేయడం వలన సంక్షేమ ఫలాల సాధనకు సాధ్యం అవుతుందని బిఎన్అర్ కెవెస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ అన్నారు. సోమవారం రోజున బిఎన్అర్ కెవెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ ఏర్పాటుచేసిన జిల్లా సమావేశానికి హజరై కార్మికులను ఉద్దేశించి మాట్టాడుతూ ఒక రోజు, రెండు రోజులలో ఏర్పాడిన సంఘం కాదు, ఈ బిఎన్అర్ కేవెస్ సంఘం కోన్ని సంవత్సరాలు ఒక వ్యక్తి నిరంతర శ్రమ, జీవిత త్యాగం చేయడం వలన ఏర్పడిందని ఏ పార్టీకి సంబదం లేకుండ కేవలం కార్మిక పక్షాన నిటబడి కామల్ల ఐలన్న సారధ్యంలో నిరంతరం కార్మికుల కార్మిక పక్షాన నిలబడి కామల్ల ఐలన్న సారధ్యంలో నిరంతరం కార్మికుల కోసం తపిస్తూ ముందుకు నడుస్తున్న సంఘం ఒక బిఎన్అర్ కెవెస్ అని అన్నారు. ఇతర సంఘాల తో సంబంధం లేకుండ కార్మికుల కోసం పోరాటం చేస్తూ వారి జీవితాల్లో భాగం అయిందని అన్నారు. కావున సంఘంలో చేరి సంఘానికి తోడుగా విలబడి మీ బలం చేకూర్చాలని కార్మికుల ను కోరారు. సంక్షేమ ఫలాల సాధన కు కలిసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ సభ్యుల గా చేర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శింగా సారంగం, శ్రీను, అనుగల శ్రీను, సతీష్, సాంబరాజు, రంజిత్ కుమార్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కుంజా సత్యవతికి ఘననివాళులు అర్పించిన బీజేపీ నాయకులు

*తాడ్వాయి, ప్రభాతవార్త :*



భద్రాచలం మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి సోమవారం తెల్లవారు జామున గుండెపోటుతో అకాల మరణం చెందారు. వారు ప్రజలకు పార్టీకి చేసిన సేవలను స్మరిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని బీజేపి తాడ్వాయి మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా ఆంజనేయులు, తాడ్వాయి మండల ఉపాధ్యక్షులు సిద్ధబోయిన పాపారావు, ఆలేటి జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి లక్ష్మణ్, మెడిశెట్టి పురుషోత్తం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అలకుంట చిన్న శక్తి, కేంద్రం ఇంచార్జి సేనాపతి మాదరి శ్రీకాంత్, చెంగల సుభాష్, పాయం ప్రమ్మాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

*మహబూబాబాద్, అక్టోబర్16, ప్రభాతవార్త*



**మొదటి పేజి తరువాయి :**ఎన్నికల నియమావళిని పాటిస్తూ జిల్లా ప్రింటింగ్ అండ్ పబ్లిషర్స్ ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి ఆయన మాట్లాడుతూ.. ప్రింట్, పబ్లికేషన్స్ యాజమాన్య ప్రతినిధులు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్ని కలకు సంబందించిన కరపత్రాలు, ముద్రణలో ప్రింటింగ్ చేసేముందు కచ్చితంగా జిల్లా పౌరసంబందాల అధికారి ద్వారా అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరించాలిస ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎంసిసి నోడల్ అధికారిణి నర్మద, డిసిఓ ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణీలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రజావాణీ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టర్ కార్యాలయం లోని మీటింగ్ ఛాంబర్‌లో నిర్వ హించిన ప్రజావాణీ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 36దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

## తాడిచెట్టు పైనుండి పడ్డ గీత కార్మికుడు

*వేలేరు అక్టోబర్ 16 ప్రభాతవార్త:*



గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కిన అనంతరం ప్రమాదవశాత్తు జారీ కిందపడిన ఘటన ఎర్రబెల్లిలో చోటుచేసుకుంది. మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన కంకటి లక్ష్మీ నారాయణ వృత్తిలో భాగంగా రోజులాగే తాటినీరు కిందికి దింపేందుకు చెట్టు ఎక్కిన అనంతరం ప్రమాదవశాత్తు జారీ కింద పడగా తృటిలో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు అన్నారు. తదుపరి చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించగా ప్రస్తుతం క్షేమంగా ఉన్నారని స్థానికులు అన్నారు.

## వాగ్దేవి కళాశాల ఆధ్వర్యంలో ఆహార ర్యాలీ

**..ర్యాలీని ప్రారంభించిన కేయూ రిజిస్టార్ ఫ్రోటి శ్రీనివాస్**

*వరంగల్ అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం రాజిస్ట్రార్ ప్రారంభించగా ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్ డిపార్ట్మెంట్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ర్యాలి అనంతరం కళాశాలలోని సెమినార్ హాల్లో ఆహార ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. నేటికీ మూడు పూటలా ఆహారం దొరకని ప్రజలు ఎందరో ఉన్నారని, కనీస వసతులైన కూడు, గూడు, గుడ్డ వంటివి చవకైన ధరలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా విద్యార్థులు తమ జీవితాల్లో కృషి చేయాలని సూచించారు. రుచికరమైన ఆహార పదార్థాల అభివృద్ధిని ప్రోత్సహించాలని, తినే ఆహారాన్ని వ్యర్థం చేయకుండా పొదుపు చేయలని విద్యార్థిని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు డా ఎ.శేషాచలం, వైస్ ప్రిన్సిపల్ డా పి.హరిందర్ రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా రాజాప్రసాద్, డీన్ ఆఫ్ సైన్స్ డా జి విక్రమ్, డిపార్ట్మెంట్ హెడ్ డా పద్మావతి, హిమబిందు, సతీష్, చంద్రకళ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుంగుతున్న వంతెన.. పొంచి ఉన్న ప్రమాదం

- ఈ మార్గంలో పెరుగుతున్న రద్దీ
- ప్రయాణికులకు తప్పని వంతెన కష్టాలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు



ప్రభాతవార్త-చెన్నారావుపేట

నర్సంపేట నియోజకవర్గానికి రెండు మండలాలతో పాటు మరికొన్ని ప్రాంతాలను కలుపుతూ నిత్యం రద్దీగా ఉండే లోలెవల్ వంతెన రోజు రోజుకు కుంగుతూ ప్రమాదం పొంచి ఉండటంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్న దుస్థితి మండలంలో నెలకొంది. ఇప్పుడు ప్రయాణికులను వంతెన కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. నర్సంపేట నెక్కొండ మార్గంలో చెన్నారావుపేట మండలాన్ని కలుపుతూ స్థానిక పాతముగ్దుంపురం కాచిగూడ సమీపంలో లోలెవల్ వంతెన దశాబ్ధాల క్రితం నిర్మాణం అయింది.

### వానాకాలంలో వరద కష్టాలు..

కాగా సమీపంలో ఉన్న ముగ్ధుంపురం ఊరచెరువు నుండి మత్తడి నీళ్లన్ని ఈ వంతెన గుండానే వెళుతుంటాయి. ఈ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా ముగ్ధుంపురం ఊరచెరువు వరద తాకిడి పెరిగి ఉదృతంగా ప్రవహిస్తుంటుంది. దీంతో దీంతో నీరంతా వంతెన పైనుండి పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయి జనజీవనం స్థంబిస్తుంటుంది.

### ఈ మార్గంలో పెరుగుతున్న వాహనాల రద్దీ..

కాగా నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారి మార్గంలో రోజు రోజుకు వాహనాల రద్దీ పెరిగిపోతుంటుంది. ఆర్టీసి బస్సులు, ఉప్పరపల్లి, పాపయ్యపేట, లింగగిరి, ఎల్లాయిగూడెం, తొర్రూరు మార్గంలో ప్రయణిస్తుండగా నెక్కొండ రైల్వే స్టేషన్‌కు అధిక సంఖ్యలో వెళుతుంటాయి. వీరంతా నర్సంపేట పట్టణానికి ఈ మార్గం ద్వారానే వచ్చి వెళుతుంటారు.

### క్రమేన కుంగుతున్న వంతేన..

వర్షాకాలంలో వరద కష్టాలతో ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే ప్రస్తుతం వంతెనతో ప్రజలకి మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎన్నో దశాబ్ధాల క్రితం నిర్మించిన లో లెవల్ వంతెన ఎలాంటి మరమ్మత్తులకు నోచుకోకుండా అలానే ఉండిపోయింది. కనీసం ఇరువైపుల ఉండే రక్షణగా ఉండే డివైడర్ రాళ్లు వరద తాకిడికి కొట్టుకుపోయాయి. కాగా వంతెన ప్రస్తుతం క్రమేన కుంగుతండటంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెన నడిమధ్యలో గుంత పడగా ఇప్పటికే దానిపై కొంత మంది ప్రయాణికులు ముళ్లకంచె వేశారు. అలాగే వారం రోజుల నుండి మరోవైపున గొయ్యి పడటంతో ప్రమాదం ఉందంటూ కర్రలు ఏర్పాటు చేశారు. వంతెనకు రెండు వైపుల ఏర్పడిన గొయ్యిలు రోజు రోజుకు పెద్దవై ప్రమాదకరంగా మారాయంటున్నారు.

కూతవేటు దూరానికి సుదూర కష్టాలు...

కాగా ఈ లోలెవల్ వంతెన నుండి నర్సంపేట పట్టణం సుమారుగా నాలుగు కిలో మీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. వర్షాకాలంలో వాగు పొంగిందంటే ప్రయాణికులు సుదూర ప్రాంతం నుండి వెళ్ళాల్సిన దుస్తితి ఏర్పడుతుంటుంది. చెన్నారావుపేట మండల కేంద్రం నుండి కోనాపురం, లింగాపురం, దుగ్గొండి మండలం రంగాపూరం చాపలబండ, గిర్నిబావి మీదుగా సుమారు 20 కిలో మీటర్ల పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. వర్షాకాలమే అలా ఉంటే ప్రస్తుతం వంతెన కూలిపోతే పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందంటున్నారు.

పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు...

కాగా ఈ ప్రధాన రహదారిపై వంతెన ప్రమాదకరంగా మారుతున్నా ప్రజాప్రతినిధులు కాని అధికారులు కాని పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ రహదారి అభివృద్ధికి నిధులు మంజూరైనాయని చెబుతున్న నేతులు మాత్రం ప్రస్థావన ఎక్కడ లేదంటున్నారు. కేవలం రోడ్డు మరమ్మత్తులు, మండల కేంద్రంలో విస్తరణ చేస్తున్నారు. తప్పా లో లెవల్ వంతెనను హైలెవల్‌గా మార్చే ప్రతిపాధనలు కనిపించడం లేదంటున్నారు. ఏటికైనా రానున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి హైలెవల్ వంతెన నిర్మాణం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి 20ఏండ్ల జైలు శిక్ష



గణపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

గత ఏడాది మండలంలోని గాంధీనగర్ గ్రామంలో అమ్మాయిపై అసభ్యకరంగా ప్రవర్తించి, బ్లాక్ మెయిల్ చేసి మహిళను శారీరకంగా వాడుకున్న కీర్తి నరేష్ అనే వ్యక్తికి భూపాలపల్లి కోర్టు నేడు 20సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు గణపురం ఎస్ఐ మచ్చ సాంభమూర్తి తెలిపారు. వివరాల్లోకి వెలితే..గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో గాంధీనగర్ గ్రామానికి చెందిన కీర్తి నరేష్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ సెల్ఫీ ఫోటోలు దిగి, బ్లాక్ మెయిల్ చేసి, చాటింగ్ చేయాలని వేధిస్తూ, లేదంటే తనతో దిగిన ఫోటోలను యూట్యూబ్ వాట్సప్‌లో పెడతానని భయభ్రాంతులకు గురిచేసి బాలికను శారీరకంగా వాడుకున్నాడని బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ అభినవ్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం చిట్యాల సిఐ పులి వెంకట్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి కోర్టులో ఆధారాలను హాజరుపరుచగా బాలికను బ్లాక్ మెయిల్ చేసిన యువకుడు కీర్తి నరేష్‌కు భూపాలపల్లి జిల్లా జడ్జ్ పి నారాయణ బాబు వద్ద పిపి విష్ వర్ధన్‌రావు కోర్టులో వాదనలు వినిపించి చిట్యాల సిఐ వేణుచందర్, గణపురం ఎస్ఐ సాంభమూర్తి, కోర్టు కానిస్టేబుల్ శ్వేత సాక్షులను కోర్టులో హాజరుపరుచగా వాదనలు విన్న జడ్జీ 20ఏండ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ సాంభమూర్తి తెలిపారు. మహిళల పట్ల యువకులు అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవవడం తప్పదని ఎస్ఐ హెచ్చరించారు.

# పిఏసిఎస్ కార్యాలయంలో కొట్లాట..

- -అటెండర్‌పై చేయి చేసుకున్న అసిస్టెంట్ సిఇఓ
- -అటెండర్ రామనాథంకు గాయాలు
- -లావాదేవీలపై ఇరువురి మధ్య ఘర్షణ



చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం లో అసిస్టెంట్ సిఇఓ, అటెండర్‌ల మధ్య కమీషన్‌ల లావాదేవీలపై ఘర్షణ చోటు చేసుకుంది. సంబంధిత శాఖకు చెందిన నేతలు, డైరెక్టర్‌ల పర్యవేక్షణ లోపం వల్ల పిఏసిఎస్ కార్యాలయం అధ్వాన్నంగా మారిందని రైతులు, ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో కార్యాయంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పంట రుణాల కోసం కార్యాలయానికి వచ్చే రైతుల వద్ద నుండి రూ.2వేల నుండి రూ.3వేల వరకు క్రమంగా లంచాలు పుచ్చుకుంటున్నట్లు తెలిసింది. అలాగే నో డ్యూ సర్టిఫికెట్ల కోసం వచ్చే బాధితుల నుండి ముద్రలు కొట్టి డబ్బులు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎరువుల వద్ద నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా కార్యాలయం నుండి జరుగుతున్న పలు రకాల పనులపై అక్రమంగా డబ్బులు వసూలు చేయడం పరిపాటిగా మారిందని రైతులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈక్రమంలో వచ్చిన లావాదేవీల్లో బాధితుల నుండి అక్రమంగా వసూళ్లు చేసిన డబ్బుల పంపకాల్లో ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. అసిస్టెంట్ సీఇఓ, అటెండర్ రామనాథం ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరువురి మధ్య మాటమాట పెరిగి ఘర్షణకు దారి తీసింది. దీంతో ఆగ్రహించిన అసిస్టెంట్ సీఇఓ రామనాథంపై చేయి చేసుకొని తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు రామనాథం తెలిపాడు. కార్యాలయంలో గతంలో సైతం ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కార్యాలయంలో ఎలాంటి అవినీతి, అక్రమాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈవిషయమై పిఏసిఎస్ ఛైర్మన్‌ను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

## నేరాలు-దారుణాలు

# బీఎస్పీ ద్వారానే బీసీ కులాలకు సముచిత న్యాయం



నెక్కొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

బీఎస్పి ద్వారానే బీసీ కులాలకు రాజకీయంగా సముచిత న్యాయం లభిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుండాల మదన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని గురిజాల నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామాలలో ముదిరాజ్ కుల సంఘాల సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీలు రాజకీయంగా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల్లో బడుగు బలహీణ బీసీ కులాలకు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయన్నారు. అలాంటిది బీఎస్‌పి పార్టీ మాత్రమే బీసీలకు ప్రత్యేకంగా ముదిరాజ్‌లకు టిక్కెట్లు ఇచ్చి డా.ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇతర పార్టీలకు తగిన బుద్దిచెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎన్ని ప్రలోభాలు పెట్టిన బీసీ కులాలు ఐక్యతను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రి సాగర్, ఎమ్.రమేష్, ఒంటు రాములు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గొండిలో ఘనంగా దుర్గామాతకు పూజలు



దుగ్గొండి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

రెండో రోజు దుర్గామాత సోమవారం గాయత్రీ దేవి అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తరలి వచ్చి దుర్గామాతను దర్శించుకున్నారు. పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్విత్, రేవంత్, విశాల్, అజయ్, విశ్వతేజ, వికాస్, సాయి, శివ, మౌర్య తదితరులు పాల్గొన్నారు.

# నార్కపేట గ్రామంలో పోలీస్ స్క్వాడ్ తనిఖీలు

నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని నారక్కపేట గ్రామంలోని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ స్క్వాడ్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన కొలిపాక సాంబయ్య ఇంట్లో ఎన్నికల్‌కోడ్‌లో భాగంగా స్క్వాడ్ అధికారి గోవర్ధన్ సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 18 డప్పులు ఉన్నట్లు వీటి విలువ 9వేలు ఉంటుందని వీటిని స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు ఆయన తెలిపారు. వీరి వెంట సిబ్బంది శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# బిఆర్ఎస్ నుండి పలువురు కాంగ్రెస్‌లో చేరిక

**-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

**కాటారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పలువురు భారీగా కాంగ్రెస్ పార్టీలో సోమవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారిని శ్రీధర్‌బాబు సాధరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలకు ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీలో చేరిన వారు తెలిపారు. పార్టీలో చేరిన వారు కాటారం నుండి పిఎసిఎస్ డైరెక్టర్ చీమల సత్యం, ఆత్మకూరి కుమార్, దుర్గారావు, మాచర్ల నారాయణ, తోట కిట్టు, జాదరావుపేట నుండి కోట రాజబాపు, కోట క్రిష్ణ, గుండం మహేష్, కల్వల వెంకటయ్య, పోట్ల రాజయ్య, అరికిల్ల పోచయ్య, మంథని సందీప్, వికాస్, మారపాక శ్రీకాంత్, పోట్ల సన్ని, పున్నం, తొంబర్ల ప్రణుతన్, కల్వల సాయికిరణ్, చిదినేపల్లి నుండి మంథెన పున్నంచందర్, గడ్డం అంజి, మహేష్, రాజమల్లు, సమ్మయ్య, వంశీ, కోరళ్ల అశోక్, పోట్ల సంతోష్, మంథెన కిష్టయ్య, కోర్రళ్ల రాజశేఖర్, కోర్రళ్ల లచ్చయ్య, మద్రిపల్లి నుండి చింతల సమ్మయ్య, వెంకటయ్య, రాగన ఇందూరు. బొద రమేష్, గడ్డం వెంకటయ్య, మెండ స్వామి, దంతాలపల్లి నుండి పాలిక రాజబాపు, రామగిరి భీష్మాచారి, పోలం స్వామి, పెద్దపోలు ఉమాశంకర్, పాలిక అజయ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం ఉపసర్పంచ్



నాయిని శ్రీనివాస్, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, మాచర్ల రాజు, చీర్ల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారమే లక్ష్యంగా ముందుకు..



**-గడపగడపకు 6గ్యారంటీలను వివరిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు -మహాముత్తారం మండలంలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం**

**మహాముత్తారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

అధికారమే లక్ష్యంగా మహాముత్తారం మండలంలో కాంగ్రెస్ శ్రేణులు మారుమూల అటవీ గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను గడపగడపకు తిరుగుతూ వివరించారు. ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం టౌన్(నేతకానిపల్లి)లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం చేపట్టారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, మహాముత్తారం ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, మండల రైతు కమిటీ అధ్యక్షుడు గుంపుల రామయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూబిన్ నాయక్, వార్డు మెంబర్ రామటెంకి ప్రసాద్, సీనియర్ నాయకులు కొండగోర్ల బాపు, జాడి బాపు, పాగే రాజయ్య, జాడి బుచ్చయ్య, పసుల సారయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గుంపుల వెంకటేష్, కొండ నితిన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి -పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక -జాదరావుపేటలో ఉచిత ఆరోగ్య శిభిరం**

**కాటారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక అన్నారు. సోమవారం కాటారం మండలంలోని జాదరావుపేట గ్రామంలో ఉచిత ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. శిభిరంలో రోగులకు బీపి, షుగర్‌లను గుర్తించి మందులను పంపిణీ చేశారు. గర్భిణీలను గుర్తించి వారికి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి



ప్రసవం చేసుకోవాలని సూచనలు చేశారు. సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కాచిన నీటిని వడపోసి తాగాలని అన్నారు. మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా కూడా నీటి గుంటలో నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడేను డ్రైడేగా తప్పకుండా చేసుకోవాలన్నారు. అలాగే ఎయిర్ కూలర్‌లో నీటిని ఎప్పటికప్పుడూ శుభ్రం చేసుకోవాలని, పూల కుండీల నీరు నిల్వ ఉండకూడదన్నారు. టైర్లు, కొబ్బరి బోండాలు ఇంటి చుట్టురా ఉండరాదని తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ తిరుపతి, ఏఎన్ఎం శ్యామల, ఆశాలు స్వరూప, అంజూ, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**-సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

**మహాముత్తారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరారు. మహాముత్తారం మండలం బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు పాలకుర్తి తిరుపతి, మాజీ వార్డు మెంబర్ వేముల రఘుగౌడ్, మహాముత్తారం ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా మహాముత్తాం మండలం మీనాజీపేట గ్రామం నుండి ఉడుతు రవి, తిప్పని ఓదేలు, చేర్ప రాము, బోయిని భార్గవ్, తడండ్ల మల్లేష్, గంగినవేని మధూకర్, గంగినవేని రాజయ్య, శ్రీరాముల సదయ్య, పైడాకుల మల్లయ్య, జిట్టవేని ఐలయ్య తదితరులు చేరారు. పార్టీలో చేరిన వారిని ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సాధరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు.



ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆతుకూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## కాటారం వార్త

## గాయత్రి అలంకరణలో దుర్గాదేవి



**కాటారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు అమ్మవారు గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. అదేవిధంగా దుర్గాదేవి మండపం వద్ద చండీయాగంను నిర్వహించారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**-రాష్ట్రంలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**-తొమ్మిదిన్నరేండ్లు కేసిఆర్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టింది**

**-బిఆర్ఎస్‌కు డిపాజిట్ ఇవ్వకుండా..కేసిఆర్‌ను ఫాంహౌజ్‌కు అంకితం చేస్తాం..**

**-ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**కాటారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల కార్యకర్తల సమావేశానికి శ్రీధర్‌బాబు హాజరై రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా దిశానిర్దేశం చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడారు. గత తొమ్మిదన్నర సంవత్సరాల నుండి తెలంగాణ ప్రజలని కేసిఆర్ ప్రభుత్వం మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. నమ్మి రెండు సార్లు అవకాశం ఇస్తే ప్రజలని మోసం చేస్తూ పబ్బం గడుపుతూ కాలం గడుపుతున్నారన్నారు. అక్రమంగా ప్రజా ధనాన్ని దోచుకుంటూ అభివృద్ధి సంక్షేమంను గాలికి వదిలేశారని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసిఆర్‌ని నమ్మే స్థితిలో లేరని, తెలంగాణ ప్రజలు చైతన్యవంతులుగా మారారని అన్నారు. జరుగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా ఇవ్వకుండా ఫాంహౌస్‌కి కేసిఆర్‌ని అంకితం చేస్తారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలనీ ప్రజల ముందుకు తీసకొచ్చిందని తెలిపారు. మహలక్ష్మీ పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెల రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలీండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12వేలు, వరి పంటకు రూ.500ల బోనస్, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి అవసరాలకు 200యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి రూ.5లక్షలు అందించనున్నారు. యువ వికాస పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత ఫించన్ ద్వారా ఫెన్షన్ రూ.4వేల పెంపు కల్పించనుందని తెలిపారు. కావున రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారంలోకి తీసుకురావాలని శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, డాక్టర్ ఎలుబాక సుజాత, గుమ్మళ్లపల్లి సర్పంచ్ కంకణాల లత-బక్కిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మాజీ ఎంపిపి రాజనర్సు, ఎంపిటీసీ రవీందర్ రావు, చీమల వెంకటస్వామి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, మాచర్ల రాజు, చీర్ల తిరుపతి రెడ్డి, బోడ నరేష్, మేడిపల్లి కిరణ్, రాజునాయక్, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## దోపిడి పాలన అంతమే ఉద్యమకారుల పంతం



తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ

హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి

సబ్బండ వర్గాల పోరాటం,త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో అన్ని వర్గాలను మోసం చేసిన కల్వకుంట్ల ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని వారి పాలనను అంతం చేయడమేఉద్యమకారుల పంతం కావాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ అన్నారు.సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ పుల్లూరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం సదస్సు నిర్వహిం చారు.కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉద్యమకారుల వేదిక కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.కేసీఆర్ దుష్ట పాలనకు వ్యతిరేకంగా గత రెండు సంవత్సరాల నుండి పౌర సమాజం పోరాటం చేస్తుందని ఆ సంఘాలతో కలిసి తెలంగాణ ఉద్యమ వేదిక కలిసి ఐక్య ఉద్యమాలు చేస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా కేసీఆర్ ఎన్నో తప్పులు చేశారని రాష్ట్ర సాధన కోసం ఉద్యమ కారులు అన్ని భరించామని తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ కుటుంబ నిర్ణయమే ప్రజా స్వామ్యమైందని కేసీఆర్ కుటుంబంతో పాటు వారి కుల ఆధిపత్యంలో రాష్ట్రం దోపిడికి గురైందని అలాంటి దుష్ట పాలనను గద్దె దించడానికి వ్యక్తి పాలనకు బిన్నమైన ప్రజా స్వామిక కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ గెలిచిన తర్వాత తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర కుండా గతంలాగానే తప్పులు చేస్తే మరో విప్లవం పెల్లుబికిలుతుందని అన్నారు.కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్,సోమ రామ మూర్తి, సాయిని నరేందర్,చింతికింది కుమార స్వామి, బనుక సిద్దిరాజ్ యాదవ్,అకినపల్లి వెంకటేశ్వర్లు, చిల్ల రాజే ంద్రప్రసాద్, యాదగిరిచారి, పటేల్ వనజ, సద్గుణ, సుమలత,కొండ నర్సింగరావు,కూనూరు రంజిత్‌గౌడ్, ప్రవీణ్ కుమార్, అప్పారావు, మంజుల బిక్షపతి,కుమారస్వామి, వీరస్వామి, క్రాంతి, వీరాస్వామి, సాంబరాజు, మల్లేష్,సంజీవ,యాదగిరిగౌడ్, చంద్రమౌళి,మహ్మద్,రాజయ్య,శ్రీను,పవన్ ఉన్నారు.

## మనం చేసిన మంచిని ప్రచారం చేద్దాం

ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పి కొడుదాం

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి

మనం చేసిన మంచిని ప్రచారం చేద్దామని,బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.సోమవారంనగరంలోని ఎస్వీ ఫంక్షన్‌లో సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ,రెడ్ కో చైర్మన్ సతీష్‌రెడ్డి హాజరై నియోజకవర్గ సోషల్ మీడియా వటిష్టానికి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడారు.నేటి ప్రపంచంలో సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందన్నారు.9ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ఎన్నికల సందర్భంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్స్‌పై ఉందని తెలిపారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో పార్టీ తెలంగాణ కోసం సాధించిన పోరాటం,రాష్ట్రం వచ్చినతర్వాత చేసిన మంచి లబ్ధిదారులకు ప్రజలకు వివరించాలని సూచించారు.అదే సమయంలో ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా తిప్పి కొట్టాలన్నారు.అన్ని మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరువ కావాలని సోషల్ మీడియా వారియర్స్‌ను కోరారు.కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్,కుడా మాజీచైర్మన్ మర్రి యాదవరెడ్డి, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జనార్దన్‌గౌడ్,కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగింది

ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని ఎన్నుకుంటారు

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.సోమవారం హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో చీఫ్ విప్ మాట్లాడారు.సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ తీసుకోవడం జరిగిందన్నారు.పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఉద్యమ సమయం లోనైనా ఎప్పుడైనా నాకు అన్ని రకాలుగా మనోధైర్యమిస్తూ నా గెలుపులో భాగస్వాములై పని చేస్తున్నటువంటి ప్రతి బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులకు సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు ఎంతో విశ్వాసంతో నిత్యం మమేకమై నన్ను ఆశీర్వదిస్తున్నారన్నారు.పార్టీ మేనిఫెస్టో విడుదల చేయగానే ప్రజలందరూ తమ యొక్క ఆనందాన్ని వెలిబుచ్చారని తెలిపారు.వారి బతుకుల్లో వెలుగు నింపేందుకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని గడప గడపకు తీసుకెళ్లవలసినటువంటి బాధ్యత ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపైన ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాటి ఉద్యమ నేత సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత తొమ్మిదేళ్లుగా అనేక సంక్షేమ పథకాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రం సాగుతుందన్నారు.అలాగే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాల కోసం అహర్నిశలు కేసీఆర్ శ్రమిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి,నాయకులు శివశంకర్,ఈగ మల్లేశం, కేశవరెడ్డి, సంపత్‌రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, సోనీ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హన్మకొండ,ప్రభాతవార్త

ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.సోమవారంకలెక్టర్ పరకాల ఆర్‌డీవో కార్యాలయంలో నోడల్ అధికారులు,ఎన్నికల టీంలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ఎన్నికల విధులకు సంబంధించినపూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.నియోజకవర్గంలో ఎక్కడైనా అక్రమ మద్యం,డబ్బు,సరుకులు పంపిణీ,రవాణా జరిగినప్పుడు ప్రజలు సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు.ఫిర్యాదు దారు వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఎటువంటి పత్రాలు లేకుండారూ.50వేలకు మించి డబ్బులన తరలిస్తే స్వాధీనపరుకుంటామన్నారు.నియోజకవర్గానికి మూడు చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామని వారు ఎక్కడ ఫిర్యాదు అందినా తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటారని అన్నారు.పోలీసు,అబ్కారీశాఖలు చెక్ పోస్టులు వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు.చెక్ పోస్టులలో నిఘా పెంచి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని నగదు దొరికితేశీలన చేయాలని బ్యాంకు అధికారులకు సూచించారు.కార్యక్ర మంలో ఆర్‌డీవో శ్రీనివాస్,జడ్పీ సీఈవో శ్రీనివాస్,డీపీవో నాగేశ్వర్‌రావు, ఈఆర్‌వోలు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## పరకాల సెగ్మెంట్ తెరమీదికి రేవూరి



పరకాల,ప్రభాతవార్త

పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా రేవూరి ప్రకాష్‌రెడ్డి రానున్నట్లు సమాచారం. మూడు పర్యాయాలు తెలుగుదేశం పార్టీ నుండి నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిచారు.ఆ ప్రాంతంలో గుర్తింపు పొందిన నేతగా ఆయనకు పేరు ఉంది.నాలుగో సారి ఓటమి చవిచూసిన ఆయన బిజెపిలో చేరారు.ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ నెల 18న ములుగులో జరిగే రాహుల్‌గాంధీ పాల్గొనే బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీలో కండువా కప్పుకోనున్నట్లు సమాచారం. 1994 సంవత్సరంలోతిరిగి 1999, 2009లో జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు ఎమ్మెల్యేగా పదవి నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీలో చేరితే పరకాల సెగ్మెంట్‌లో అభ్యర్థిగా ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే పలువురు కాంగ్రెస్ నాయకులు పరకాల టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం గమనార్హం.ఈ క్రమంలో పార్టీ వర్గీయుల్లో ఏ పరిణామానికి దారితీ స్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.తొలుత ఇక్కిడ నుండి పోటీలో ఉంటారనుకున్న ఇనగాల స్థానంలో మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీసభ్యుడు గాజర్ల అశోక్ పేరుని ఒక్కసారిగా తెరపైకి తీసుకొచ్చింది.అంతా అశోక్‌కే పరకాల సీటు కేటాయిస్తారు అనుకుంటున్న సమయంలో మాజీ మంత్రి రేవూరి ప్రకాష్‌రెడ్డి పేరు తెరపైకి రావడంతో పరకాల సీటు ఎవరికి కేటాయిస్తారు అనేది ఉత్కంఠంగా మారింది.ఇక్కడి నుండి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు కూడా టికెట్‌ఆశిస్తు ఉండడంతో టికెట్ ఎవరికి కేటాయించాలో అనే సందిగ్ధంలో కాంగ్రెస్ పాడినట్లు సమాచారం. గతంలో నుండి పావులు కదుపుతున్న కొండా మురళీధర్‌రావు ఇటీవల పార్టీలో చేరిన గాజర్ల అశోక్ తాజాగా తెరపైకి వచ్చిన రేవూరి ప్రకాష్‌రెడ్డి ఈ ముగ్గురు పేర్లు పరకాల నియోజకవర్గం రేసులో కాంగ్రెస్ అధిష్టానం దృష్టిలో ఉండగా టికెట్ ఎవరికి వరిస్తుందో అనే ఉత్కంఠ నెలకొంది.

## ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో సీటు పొందిన ఆర్‌డీఎఫ్ విద్యార్థిని



పర్వతగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

వనిత అచ్చుతపాయ్ జూనియర్ కళాశాలలో బీపీసీ పూర్తి చేసిన వీ.ఉజ్వల 974/1000 మార్కులు సాధించి అదే విధంగా ఎంసెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలోని వరంగల్ వ్యవసాయ కళాశాలలో క్యాంపస్‌లో అడ్మిషన్ పొందిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఈఎఫ్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట వేయడం జరిగిందని ఈ కళాశాలలో నిత్యం విద్యార్థుల కొరకు పరితపిస్తూ వారికి మంచి బోధనను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు ఏవో ఏకాంబరం, శ్రీలత, రామ్, మూర్తి, అశోక్, మహేందర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రమేష్, దేవేందర్, సత్యనారాయణ, నాగరాజు, మహేష్, మౌనిక, కమలేష్ అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ యూత్, బూత్ కమిటీల ఎన్నిక



రాయపర్తి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీ బూత్ కమిటీ, అనుబంధ సంఘాల కమిటీలను సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జలగం యాకయ్య, ఇంచార్జి పీనరి ప్రవీణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, జినుగు రత్నాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ అధ్యక్షులుగా పాశం సరోత్తంరెడ్డి, ఉపాధ్యక్షులుగా అన్నెపు అంజయ్య, కార్యదర్శిగా ముద్రబోయిన రమేష్, కోశాధికారిగా వశపాక నర్సయ్య, యూత్ అధ్యక్షులుగా బండి రమేష్, ప్రధాన కార్యదర్శిగా వశపాక సునీల్, బీసీ సెల్ అధ్యక్షులుగా కొంక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బండి కుమారస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా వశపాక ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా వశపాక కొమురయ్య, సభ్యులుగా బరిగెల దుర్గయ్యలు ఎన్నికయ్యారు.

# బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల్లో అపహాస్య పాలైంది

**నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల్లో అపహాస్యం పాలయిందని మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. సోమవారం పట్టణం లోని ఇందిరానగర్లో గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను క్లస్టర్ ఇన్చార్జ్ వేముల సాంబయ్యగౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని కేసిఆర్ సన్నబియ్యం ఇస్తాననడం, 12 వేల కోట్లు ఆరోగ్యశ్రీకి బకాయి ఉండి చెల్లిచని, ఈ ప్రభుత్వం 16 లక్షలు ఆరోగ్యశ్రీకి కేటాయిస్తాననడం, 2000 వేల పెన్షన్ సరిగ్గా సకాలంలో అందించని ప్రభుత్వం ఆరువేలు ఇస్తామనడం బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను అపహాస్యం చేస్తుందన్నారు. అడీషనల్ కన్స్యూమర్ డిపాజిట్ (ఏసిడి) పేరుతో పేద మధ్యతరగతి ప్రజల నుండి ఒక్కొక్క మీటరుకు మూడు నుంచి ఐదు వేల రూపాయల వరకు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్శాఖ కొట్లాది రూపాయల వరకు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ కొట్లాది రూపాయలు వసూలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మసూద్బేగ్, మైనార్టీ సెల్ నాయకుడు ఎండి. అయూబ్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, పట్టణ బాణాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, 23, 22 డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.



# రానున్నది ఇందిరమ్మ రాజ్యమే

**ఖానాపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమావారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న పథకాలను కార్యకర్తలు గడపక గడపకు చేరవేయాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలాగా పనిచేయాలన్నారు. ఈ నెల 20వ తేదిన భారీ ర్యాల నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి పార్టీ కండువలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి తక్కళ్లపెల్లి రవీందర్రావు, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్రెడ్డి, పెండెం రామానంద్, ఒర్సు తిరుపతి, సాగర్తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలి

-పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి



**దుగ్గొండి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

రాభోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులపై ఎన్నికలు సజావుగా నిర్వహించానికి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డీఎల్పీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 49 పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ నీటి సౌకర్యం, రూములు, గదికి కిటికీలు పోలింగ్ కేంద్రాల చుట్టు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వీరన్న నాయక్ పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, సతీష్, రఘుపతి, శ్రీనివాస్, సంతోష్కుమార్, రాజేంద్రప్రసాద్, శివకుమార్, దిలీప్కుమార్, సందీప్, ప్రవీణ్కుమార్, శశిధర్, రమేష్, వాణి, స్రవంతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నెక్కొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ అరుణ్కుమార్ అన్నారు. అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో మండలంలోని నాగారం గ్రామంలో రైతు వేదిక వద్ద సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 70మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అలాగే పది మందికి రక్తపూత నమూనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. తద్వారా వ్యాధులను అరికట్టవచ్చాన్నారు. అంతేగాక పారిశుద్ధ్య నివారణకు సహకరించాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ఇంటింటా జర సర్వే నిర్వహించి బాధితులను గుర్తించి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ జెల్లె సుదర్శన్, సూపర్వైజర్ రాజు, సిబ్బంది, ప్రవళిక తోట పద్మ ఆశ కార్యకర్తలు రామడుగు అరుణ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్లో పెద్ద ఎత్తున చేరికలు



**నెక్కొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని సీతారాంపురం, సూరిపల్లి, బంజరుపల్లి, ముదిగొండ గ్రామాల నుండి బీఆర్ఎస్, బిజెపి పార్టీలకి చెందిన దాదావు 150 కుటుంబాలు నేడు నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు షాకిచ్చారు. ఈ కార్యక్రమంలో దొంతి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యమని, కాంగ్రెస్ పాలనలోనే ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. అధికార పార్టీ నాయకులు కేవలం డబ్బు సంచులను మాత్రమే నమ్ముకొని ఎన్నికలకు వస్తున్నారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజలను నమ్ముకొని ఎన్నికలకు వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని అన్నారు. రాభోయే ఎన్నికల్లో ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటతో గెలిపించాలన్నారు.

# నర్సంపేట వార్త

## పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

పట్టణంలోని పదో వార్డులో గల పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం నర్సంపేట పట్టణ, వార్డు ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పదో వార్డు మహిళా బృందం వేద పండితులు నిశాంత్ శర్మచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి కట్ల సుధాకర్, వార్డు సభ్యులు బూడిద రవి, సింగారపు భాస్కర్, ఆరెల్లి కుమార్, బషికె శివ, ఆకారు రఘు, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్కు బయలుదేరిన టిడిపి శ్రేణులు



**నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బీరం సంజీవరెడ్డి హైదరాబాద్లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరుతుండడంతో నల్లబెల్లి మండల టిడిపి ఇంచార్జి మురికి రవీందర్, వల్లె పర్వతాలు ఆధ్వర్యంలో కార్యకర్తలు బయలుదేరారు. ఇందులో పార్టీ సీనియర్ నాయకులు మేడిపల్లి ఐలయ్య, నీలం సుధాకర్, అగస్టిన్, రమేష్, నవీన్కుమార్, రాజు, తదితరులు ఉన్నారు.

# ములుగు వార్త

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి. వేణు గోపాల్, డి.ఎస్ వెంకన్నన, ఆర్డీఓ కె. సత్యపాల్ రెడ్డి లతో కలిసి వివిధ సమస్యలపై 15 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, ఏటిడిఓ దేశీరాం, పశు సంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్, సివిల్ సప్లై మేనేజర్ రాములు, సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి, డీఈ పులుసం నాగేశ్వర్ రావు, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సర్దార్ సింగ్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి కాంగ్రెస్‌లో చేరిక



**ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
ములుగు మండల మాజీ ఎంపీటీసీ, టిడిపి మండల మాజీ అధ్యక్షులు లావుడ్య రమేష్ సోమవారం ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. పార్టీలోకి చేరేందుకు వచ్చిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ములుగు, మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ములుగులో బిజెపి అన్నదాన కార్యక్రమం

### హాజరైన డా. అజ్మీర ప్రహ్లాద్



**ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయ ప్రాంగణంలో రెండవ రోజు అమ్మవారు శ్రీ గాయత్రి దేవీగా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. అజ్మీర ప్రహ్లాద్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర కృష్ణవేణి నాయక్, సిరికొండ బలరాం, చంద జ్యోతి, అజ్మీర స్వరూప, గట్ల శ్రీనివాస్, దొంతి రెడ్డి రవి కుమార్ రెడ్డి, చింతలపూడి చిన్న, కొండారెడ్డి, కేశెట్టి కుటుంబ రావు, గట్టు మహేందర్, హేమాద్రి, కొత్త సురేందర్, నగరపు రమేష్, ఇమ్మడి రాకేష్ యాదవ్, దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, అవుల ప్రశాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, కొత్త ప్రశాంత్, ఎల్కతుర్తి శివ, కల్లపు ప్రవీణ, నాగసాయి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ ఆఫీస్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ




**ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కారా ్యలయాన్ని డీఎస్పీ ఎన్. రవీందర్ వార్శిక తనిఖీలో భాగంగా రికార్డులను సోమవారం పరిశీలించారు. కార్యాలయంలోని విజిటర్స్ రికార్డును, క్రైమ్ డైజెస్ట్ రికార్డ్సును, ఆయుధ లైసెన్స్ ఉన్నవారి జాబితా రిజిష్టర్ కేసుల సంఖ్యను పరిశీలించారు.

# బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రత్యర్ధులకు భయం పుట్టుకుంది

**నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి**
**బిఆర్ఎస్ మంగపేట ఇంచార్జీ మెట్టు శ్రీనివాస్**
**జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీ నర్సింహరావు,**
**జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**
**నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు వెంకన్న**



**ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రత్యర్థులకు ఓటమి భయం పట్టుకుందని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ రావు అన్నారు. ములుగులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మంగపేట, ఏటూరునాగారం మండలాల ఇంచార్జీ మెట్టు శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు ఏర్ల వెంకన్న లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిర్ ప్రవేశ పెట్టి మ్యానిఫెస్టో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అనుకూలంగా ఉందని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ తెలంగాణ అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యం, రైతు బీమా తరహాలో 93 లక్షల కుటుంబాలకు కేసిఆర్ బీమా ప్రతి ఒక్కరికీ ధీమా పథకం కింద రూ.5 లక్షల బీమా, ఆసరా పెన్షన్ల కింద 2016 నుండి రూ. 5016 కు పెంపు అధికారంలో వచ్చిన మొదటి సంవత్సరం రూ. 3016లు, 5 సంవత్సరాల్లో రూ. 5016 లకు పెంపు, సౌభాగ్యలక్ష్మి పథకం కింద బీపీఎస్ కింద ఉన్న పేద మహిళలకు రూ. 3 వేలు గౌరవ భృతి చెల్లిస్తామని అన్నారు. దివ్యాంగులకు పెన్షన్లు రూ. 4016 నుండి రూ. 6016 లకు పెంపు, రైతు బంధు పథకంలో రూ. 16 వేలకు పెంపు మొదటి సంవత్సరంలో రూ. 12 వేలకు పెంచి తర్వాత ప్రతి ఏడాది విడతల వారీగా రూ. 16 వేలకు పెంపు, పేద మహిళలకు రూ. 400 లకే గ్యాస్ సలిండర్, ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 15 లక్షలకు పెంచుతామని వారు తెలిపారు. ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం నుండి వచ్చిన బిఆర్ఎస్ నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, ఆమె గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు అలుపెరగకుండా కృషి చేయాలని ఇంతగా అభివృద్ధి చేసిన సిఎం కేసిఆర్‌కు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించి కానుకగా ఇవ్వాలని లక్ష్మణ్ రావు, మెట్టు శ్రీనివాస్, గోవింద్ నాయక్, ఏర్ల వెంకన్నలు పిలుపునిచ్చారు. ములుగు జిల్లాలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఏటూరునాగారం డివిజన్, ఫైర్ స్టేషన్, మల్లంపల్లిని మండలంగా ప్రకటించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్, యూత్ జిల్లా అధ్యక్షులు కోకిల మహేష్, ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు మేరుగు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాలకు బయపడ వద్దు డీఎంహెచ్‌ఓ అప్పయ్య

**డెంగ్యూ జ్వరాలు తక్కువ, వైరల్ ఫివర్స్ ఎక్కువ**
**ప్రతీ ఒక్కరూ మాస్క్ ధరించాలి**
**సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక చర్యలు**



**మంగపేట అక్టోబర్16, ప్రభాతవార్త**
మంగపేట మండలం నుండి నిత్యం జ్వరాలతో ఎవరో ఒకరు మృతి చెందుతున్నారని, డెంగ్యూ, వైరల్ ఫివర్, మలేరియా, టైఫాయిడ్ అనేక జ్వరాలతో మృతి చెందుతున్నారని ఈవిషయం ములుగు జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చిందని ఆమె ప్రత్యేకంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆదేశించడంతో మంగపేట మండలంలో నేడు తనిఖీలు చేస్తున్నామన్నారు. డీఎంహెచ్ఓ అప్పయ్య. మండల కేంద్రంలో వైద్యశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణా వ్యాప్తంగా వైరల్ ఫేవర్స్ ఉన్నాయని ప్రతీది డెంగ్యూ జ్వరం కాక పోవచ్చని అయితే జ్వరం రాగానే బాదితులు హైరానా పడవద్దని నియమాఉల పాటిస్తూ వైధ్యుని సలహా మేరకు మందులు వాడాలని అయితే జ్వరం తగ్గినా, ఒళ్ళు నొప్పులు, నీరసం ఉండటంతో బాదితులు ప్రైవేట్ వైధ్యశాలలకు పరుగులు తీస్తున్నారని అక్కడ అనేక పరీక్షలు చేసి డబ్బులు వసూల్ళు చేస్తున్నారని అప్పయ్య వెల్లడించారు. ఈజ్వరాలు గాలి ద్వారా వ్యాపిస్తున్నాయని ఇంట్లో ఒకరికి జ్వరం వస్తే వారు మాస్క్ ధరించాలని మంచి నీళ్ళు అధికంగా త్రాగాలని తెలిపారు. శరీరంపై ఏదైనా దెబ్బ తగిలినా, జలుబు చేసినా జ్వరం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కమలాపురంలో కొన్ని డెంగ్యూ జ్వరంతో మృతి చెందారని దానిలో నిజం లేదని ఆమెకు షుగర్ వ్యాధి ఉందని డెంగ్యూ లేదని రిపోర్టుల్లో వచ్చిందని తెలిపారు. మంగపేట మండలంలో కొన్ని మెడికల్ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని జ్వరం వచ్చిన వెంటనే స్థానిక ఆర్ఎంపీలు జ్వరంతో బాదపడుతున్న బాదితులకు జ్వరం నయంకాని పరిస్థితుల్లో ఇవ్వాల్సిన మెడిసిన్‌ను వారు మొదటి దశలోనే ఇస్తున్నారని అవి మెడికల్ షాపుల్లో దొరికాయని వాటిని తీసుకుని వెళ్ళుతున్నానని ఈవిషయాన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు తెలియజేస్తామన్నారు. ఈమెడిసిన్ ఇవ్వడం వల్ల కిడ్నీ సమస్యతో పాటు అనేక ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా ప్రతీ ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైధ్యులు కారం నిఖిల్‌కుమార్. స్వప్నిత, సీహెచ్ఓ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలను ఆదుకునే వారికే మా ఓటు



**మంగపేట అక్టోబర్16, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని కమలా పురంలో వడ్డెరలు సోమవారం ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో మండల అధ్యక్షులు బత్తుల వెంకన్న ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా తెలంగాణా రాష్ట్ర జెఏసీ కన్వినర్ తురక వీరబాబు, ములుగు జిల్లా జెఏసీ అధ్యక్షులు అనుకుంట రమేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వెనుకబడి ఉన్న వడ్డెరలను రాజకీయ నాయకులు పనులకు మాత్రమే ఉపయోగించుకుని ఓట్లు వేయించుకుని వదిలేస్తున్నారని. వడ్డెర జాతి(డీనోటిఫై ట్రైబ్స్)గా ఉన్న వడ్డెరలను బీసీల్లో చేర్చి తీరని అన్యాయం చేశారని ఇకనైనా వడ్డె రలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. వడ్డెరలకు విధ్యా పరంగా, ఉధ్యోగ పరంగా, ఆర్ధికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఈఎన్నికల్లో ఏరాజకీయ పార్టీ అయితే వడ్డెరలను గుర్తిస్తుందో ఆపార్టీకి తెలంగాణాలో 30లక్షల మంది ఉన్న వడ్డెరల మద్దుతు ప్రకటిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు నర్రా నాగరాజు, మండల గౌరవ అధ్యక్షులు బత్తుల నాగరాజు, ఉప్పోతుల కోటయ్య, ప్రధాన కార్యదర్శి నర్రా వెంకన్న, మండల యూత్ అధ్యక్షులు నర్రా అనీల్, బత్తుల సాంబశివరావు, గుర్రం సాంబయ్య, వేముల సమ్మయ్య, వల్లెపు సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్ధులు



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
జోనల్ స్థాయి క్రీడలలో ఏటూర్‌నాగారం గురుకుల క్రీడా పాఠశాల మరియు కళాశాలల విద్యార్ధులు వివిధ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరల్ ఛాంపియన్ షిప్, మరియు అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ కైవశం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ వెంకటేశ్వర రాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 13 నుండి 15 వరకు ములుగు జిల్లా ఇంచర్ల గిరిజన గురుకుల పాఠశాలల జ యశంకర్ భూపాలపల్లి జిల్లా మరియు ములుగు జిల్లా మరియు వరంగల్ రీజనల్ 7వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారని, ఈ క్రీడలలో ఏటూర్‌నాగారం నుండి అండర్ 14, 17 మరియు 19 విభాగాల నుండి 75 మంది క్రీడా కారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్ధులను ప్రిన్సిపల్ వెంకటేశ్వర రాజు, కళాశాల పీడి రమణ, పాఠశాల పీడి. శ్రీను, బాక్సింగ్‌కోచ్ వేణుగోపాల్ మరియు ఉపాధ్యాయ బృంధం క్రీడా కారులను అభినందించారు.

# నర్సంపేట నియోజకవర్గాన్ని సంపూర్ణ అభివృద్ధి చేసి చూపిస్తా

## -బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)

మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నర్సంపేట నియోజకవర్గాన్ని సంపూర్ణ అభివృద్ధి చేసి చూపిస్తానని నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ విడుదల చేసిన 2023 సాధారణ ఎన్నికల మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. మరికొద్ది రోజుల్లో నర్సంపేట నియోజకవర్గ మేనిఫెస్టోను కూడా ప్రకటిస్తానన్నారు. నా నిజాయితీకి మీరు అవకాశం ఇవ్వాలి. ఎక్కడ కూడా నేను నా అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. అన్ని వర్గాల కులాల ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని మళ్లీ నాకు ఇవ్వాలని కోరారు.



నేడు 2014 లోనే గెలిచి ఉంటే నియోజకవర్గాన్ని సమగ్రంగా సంపూర్తిగా అభివృద్ధి చేసేవాడిని అయినా నేను ఒకేసారి గెలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. మళ్లీ కేసిఆర్ వస్తేనే మన రాష్ట్రానికి సంపూర్తిగా అభివృద్ధి చేసేవాడినన్నారు. అయినా నేను ఒకేసారి గెలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. మళ్లీ కేసిఆర్ వస్తేనే మన రాష్ట్రానికి సంపూర్ణంగా అభివృద్ధి జరుగు తుంద న్నారు. రామప్ప- రంగాయ, చెరువు, రామప్ప-పాకాల చెరువు ప్రాజెక్టుల ద్వారా రెండు పంటలకు సమృద్ధిగా నీరు అందించి రైతుల పాదాలు కడిగే అవకాశాన్ని ఇచ్చిన ప్రజ లకు నా ధన్యవాదా లన్నారు. మళ్లీ నేను వస్తేనే కొత్తగా అభివృద్ధి సాధ్యమ వుతుం దన్నారు. ఇంకా అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించి ఆశీర్వ దించాలని కోరుతున్నారు. మాజీలకు పాలన వ్యవస్థ మీద పట్టేలేదు. పసలేని విమర్శలు తప్పా ఈ ప్రాంతా నికి ఎం చేయగల్గుతున్నారో చెప్పగలిగే స్పష్టత లేదన్నారు. ఈ సమా వేశంలో నాయ కులు రాయిడి రవీంద ర్‌రెడ్డి, ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకట నారాయ ణగౌడ్, నల్లమనోహర్‌రెడ్డి, లెక్కల విద్యా సాగర్‌రెడ్డి, మునిగాల వెంక ట్‌రెడ్డి, దార్ల రమాదేవి, రాణాప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## గాయత్రిదేవిగా పూజలందుకున్న దుర్గామాత

గూడూరు, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అమ్మవారు గాయత్రి దేవిగా భక్తుల పూజలందుకున్నారు. గూడూరులోని శివాలయం, సాయిబాబా మందిరం, దుర్గా బేకరీ వద్ద, మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు తదితర గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుండగా సోమవారం దుర్గామాతను గాయత్రిదేవీ అవతారంలో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఉత్సవాలు నిర్వహించే తొమ్మిది రోజులు అమ్మవారిని తొమ్మిది అవతారాల్లో భక్తులు పూజించే విషయం తెలిసిందే. కాగా తొలిరోజు బాల త్రిపురసుందరిగా భక్తుల పూజలందుకున్న అమ్మవారిని సోమవారం గాయత్రిదేవి రూపంలో కొలుచుకున్నారు. అవతారానికి అనుగుణంగా దుర్గామాతకు వస్త్రాలంకరణ చేయడంతో పాటు పూజారులు కూడా సంబంధిత పూజలను నిర్వహించారు. దుర్గామాత దీక్షలు తీసుకున్న భక్తులు ప్రత్యేక వస్త్రధారణలో పూజల్లో పాల్గొనగా ఆయా గ్రామాలల్లో పలువురు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కుంకుమార్చనలు నిర్వహించిన ఒడిబియ్యం సమర్పించారు. నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు పట్టారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)



మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉపసర్పంచ్ బొమ్మిడి మన్మోహన్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం పరామర్శించడంతో పాటు మృతదేహం ముందు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కన్నీటి పర్యాంతం అయ్యారు. వీరి వెంట నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, స్థానిక సర్పంచ్ గూబ తిరుపతమ్మ రాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు క్లస్టర్ ఇన్చార్జిలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల గుడుంబా దాడులు

గూడూరు, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)



ఎన్నికల వేళ గ్రామాల్లో మద్యం, గుడుంబా అమ్మకాలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలో మండలంలోని పిల్లిగుండ్లతండా, చక్కతండాలలో ఎస్ఐ రాణాప్రతాప్ ఆధ్వర్యంలో గూడూరు పోలీసులు గుడుంబా దాడులు నిర్వహించారు. సంబంధిత వివరాలను ఎస్ఐ వెల్లడించారు. గుడుంబా దాడుల సందర్భంగా ఈ రెండు తండాల్లో 5 క్వింటాళ్ల బెల్లం, 50 కేజీల పటిక పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గుడుంబా కాచేందుకు సిద్ధం చేసి ఉంచిన 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 70 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తండావాసులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

**ఫైనాన్స్ వ్యాపారులపై దృష్టి....**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో మండలంలోని వడ్డీ వ్యాపారులపై కూడా పోలీసులు దృష్టి సారించినట్లు తెలిసింది. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో వడ్డీ వ్యాపారంతో పాటు చిట్టీలు నిర్వహించే వారి వివరాలను సేకరించిన పోలీసులు వారి స్థావరాల్లో దాడులు నిర్వహించి తనిఖీలు చేపడుతున్నట్లు తెలిసింది. నాలుగైదు రోజులుగా పోలీసులు ఈ తనిఖీలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## నెక్కొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నెక్కొండ, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మారం రాము, జలగం సంపత్‌రావు, మండల వర్కింగ్ అధ్యక్షుడు సూరం రాజిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, సంగాని సూరయ్య, గుంటుక సోమయ్య, సారంగపాని, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, పార్టీ శ్రేణులు మండల పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హన్మకొండ కాదు అందుబాటులోనే ఉంటా

ఖానాపురం, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)



నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి నప్పటి నుండి ప్రజలకు అను నిత్యం అందు బాటులో ఉంటూ ప్రజ లకు సేవ చేసానే తప్పా వేరే నాయకుల్లాగా హన్మకొండలో లేనని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పాఖాలకు గోదారి జలాలు తీసుకొచ్చానని కృతజ్ఞతతో ఈ సారి కూడా మీ బిడ్డగా ముందుకు వచ్చానని మళ్లీ ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కొందరు నాయకులు చీకటి ఒప్పందాలు చేసుకొని నన్ను ఓడించే ప్రయత్నాలు చేస్తున్నారని మీ ఆశీర్వాదం ఉన్నంత వరకు నన్ను ఎవరు ఏమీ చేయలేరని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ ప్రాంతంలో ఉన్న భూ సమస్యలన్ని తీరుతాయని అసైన్డ్ భూములకు కూడా హక్కుల కల్పిస్తామని అన్నారు. ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు అశోక్, సొసైటి వైస్ చైర్మన్ వేణు, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ వెంకటరెడ్డి, ఆర్ఎస్ఎస్ తుంగబందం కన్వీనర్ వేజెల్ల కిషన్‌రావు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు సొసైటి డైరెక్టర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుడుంబా కాచినా విక్రయించినా కఠిన చర్యలు

మరిపెడ, అక్టోబర్16, (ప్రభాతవార్త)



ప్రభుత్వ నిషేదిత వ్యాపారమైన గుడుంబా కాచినా, విక్ర యించినా కఠిన చర్యలు తీసు కుంటా మని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు వ్యాపారులను హెచ్చ రించారు. సోమవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం, జర్పులతండాలో తొర్రూరు ఎక్సైజ్ సిబ్బంది, మరిపెడ పోలీసుల ఆధ్వర్యంలో సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1800లీటర్ల బెల్లం పానకం, 30కేజీల పటికను స్వాదీన పర్చుకొని బాద్యులపై కేసులు నమోదు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ.. ప్రజలు చట్టానికి లోబడి తమ జీవితాలను ప్రశాంతంగా గడుపుకోవాలన్నారు. అక్రమ వ్యాపారాలైన గుడుంబా, గంజాయి, మద్యం, రేషన్ బియ్యం తదితర వ్యాపారాలు చేస్తే సహించేది లేదన్నారు. మీ ప్రాంతాలలో ఇలాంటి అక్రమ వ్యాపారాలు ఎవరు చేసినా సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఒక సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానం అన్నారు. ఈ దాడుల్లో మరిపెడ ఎస్సైలు పవన్‌కుమార్, నిమ్మతోట జీనత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

### రూ.4లక్షల విలువైన 16కేజీల గంజాయి స్వాధీనం

కేసముద్రం,అక్టోబర్ 16, (ప్రభాతవార్త)

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు చేసి,రూ.4లక్షల విలువైన 16కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది.డిఎస్పీ తీర్థాల సత్యనారాయణ స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.....కేసముద్రం పోలీసులు ఆధ్వర్యంలో కేసముద్రం గాంధీ సెంటర్ ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి రెండు బ్యాగులతో అనుమానస్పదంగా కన్పించడంతో పోలీసులు సదరు వ్యక్తిని తీసుకుని తనిఖీ నిర్వహించగ రెండు బ్యాగుల్లో ప్యాకెట్లు ఉండి,అందులో గంజాయి ఉందన్నారు.ఈ క్రమంలో సదరు వ్యక్తిని విచారించగ తన పేరు రంజిత్ అని పెరుగడ గ్రామం,గంజాం గంజాం జిల్లా,ఒడిశా రాష్ట్రానికి చెందిన వాడిగ తెలిపారు.తాను గంజాయి వ్యాపారం చేస్తూ అధికంగా డబ్బులు సంపాదించాలనే కోరికతో ఒడిస్సా ఏరియా నుండి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద సుమారు 16కేజీల ఎండు గంజాయిని కొనుగోలు చేసుకుని సోమవారం ట్రైన్ ద్వారా వస్తున్న ట్రైన్లో వస్తున్న పోలీసులను గమనించి గంజాయి బ్యాగులతో కేసముద్రం రైల్వేస్టేషన్లో దిగి బయటికి వచ్చాక కేసముద్రం పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు.ఈ గంజాయిని పోలీసులు వంచులు,తహశీల్దార్ సమక్షంలో దొరికిన గంజాయిని పంచనామ చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొరికిన గంజాయి విలువ రూ.4లక్షలు ఉంటుందని, పట్టుకున్న వ్యక్తిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు.కాగ గంజాయిని పట్టుకున్న ఎస్సై కోగిల తిరుపతిని,మహబూబాద్ రూరల్ సిఐ బానోతు రమేష్‌ను,సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

# బెస్ట్ ఫోటో గ్రాఫర్ నేషనల్ అవార్డు అందుకున్న రాజారపు సుమన్

**..ఢిల్లీలో జరిగిన బిఎస్ఏ నేషనల్ కాన్ఫరెన్స్‌లో అవార్డు ప్రధానం**

**..ముఖ్యఅతిథిలుగా హాజరైన ఢిల్లీ రాష్ట్ర మంత్రి, కాన్షిరాం సోదరి**

**..గత 13 ఏళ్లుగా ఫోటో గ్రాఫర్ గా రాణిస్తున్న సుమన్**



*వేలేరు అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

బెస్ట్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ జాతీయ అవార్డును ఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ ఆడిటోరియంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఏ) నేషనల్ కాన్ఫరెన్స్‌లో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా రాజారపు ససుమన్ అందుకున్నారు. బిఎస్ఏ జీతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ కి ముఖ్యఅతిథులుగా ఢిల్లీ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి రాజ్ కుమార్ ఆనంద్, స్థానిక ఎమ్మెల్యే విషెష్ రావి, కాన్షిరాం ఫౌండేషన్ చైర్మన్ కాన్షిరాం సోదరి స్వరన్ కౌర్ హాజరై అవార్డులు అందుకున్న వారిని, అవార్డులు అందజేస్తున్న బిజెస్ఏ జాతీయ అధ్యక్షున్ని అబినందించారు. అనంతరం బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ మాట్లాడాతూ ఎస్.సి.ఎస్.టి., బి.సి.మైనారిటిల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో ప్రతి ఏట ప్రజా ఉద్యమ కారులకు, సంఘసే వకులకు, రచయితలకు, కవులకు స్వచ్ఛంద సంస్థలకు, వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి ఈ అవార్డులను అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఢిల్లీ లో బెస్ట్ ఫోటో గ్రాఫర్ గా జాతీయ అవార్డు అందుకున్న రాజారపు సుమన్ కు స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య చరవాణిలో సుమన్‌కు శాభాకంక్షాలు తెలియ జేశారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రముఖులు తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక చీఫ్ ఎడిటర్ బొల్లెపాక రాజేష్, మాదిగ హక్కుల పోరాట సమితి (ఎం హెచ్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్, జనసేన పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి, కరుణాపురం సర్పంచ్ అనిల్, తదితరులు సుమన్ కు శాభాకాంక్షలు తెలిపారు. ఈ కాన్ఫరెన్సు కి ఆల్ ఇండియాలోని 27 రాష్ట్రాల నుండి నుండి సుమారుగా 1000మందికి పైగా డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్‌కి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం.గౌతమ్, రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయకుమార్, తాటికాయల చిరంజీవి, సుమన్ కుటుంబ సభ్యులు రాజారపు రమా, ట్వీన్సీ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# హైవేపై దోపిడీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

*హసన్‌పర్తి అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

హైవే రోడ్లపై దోపిడీలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల దొంగల ముఠాను హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. అయిన వారిలో పరకాల మండలం కామరెడ్డి పల్లికి చెందిన తిక్క యశ్వంత్ (22), జమ్మికుంట మండలం శాయంపేటకు చెందిన ధరంగుల అంజి(20), హన్మకొండ మండలం బాటసముద్రానికి చెందిన కుమ్మరి రాజేష్(24)లను అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి కాజీసేట ఎసిపి డేవిడ్ రాజ్ వివరాలు వెల్లడిస్తూ నిందితులు మూడు నెలల నుంచి హైవేపై లారీలను ఆపి నిద్రిస్తున్న వారిపై విచక్షణ రహితంగా దాడి చేసి వారి వద్ద నుండి నగదు స్మార్ట్ మొబైల్ ఫోన్స్‌ను చోరీ చేసే వారు. హసన్‌పర్తి చెరువు కట్టవద్ద ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద నిద్రిస్తున్న సిబ్బంది దగ్గరి నుండి పాకెట్స్ ని కట్ చేసి వారి మొబైల్ ఫోన్స్ దొంగతనం కేసులో హసన్‌పర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. ఉన్న తాది.కారుల ఆదేశాల మేరకు హసన్‌పర్తి సీఐ గోపి ఒక స్పెషల్ టీంను ఫామ్ చేసి 24 గంటలలో నింది తులను అరెస్ట్ చేశారు. ఔటర్ రొంగ్ రోడ్డు, కోమటిపల్లి టోల్ ప్లాజాద్గర, నిద్రిస్తున్న డ్రైవర్లపై రాళ్లతో దాడి చేసి 35000 నగదు ఒక స్మార్ట్ ఫోన్ దొంగిలించారు. జరిగింది. మరో ఘటనలో 30000 నగదు దొంగిలించారు. ఈ కేసుటు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన కాజీపేట్ సబ్ డివిజన్ ఏసిపి డవిడ్ రాజ్, హసన్‌పర్తి సీఐ గోపి, ఎస్ఐ రాజు ఏఏ ఓ సల్మాన్ పాషా, ఐటి కోర్ టీం నగేష్, క్రైమ్ కానిస్టేబుళ్ళు క్రాంతికుమార్, మధు లను పోలీస్ కమీషనర్ అభినందించారు.

## నరేందర్ గెలుపుకై కదలిన

# తూర్పు గులాబీ సైన్యం

**శ్రీభద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న నరేందర్**

**మద్దతుగా భారీ బైక్‌ర్యాలీ**

**భారీగా తరలి వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు**

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



ఒరుగల్లు తూర్పున నరేందర్ గెలుపుని కాంక్షిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు, తూర్పు నియోజకవర్గం ప్రజలు, ముఖ్య నాయకులు పెద్దఎత్తున తరలి వచ్చి బిఫాం అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గులాబీ దళపతి కేసిఆర్ ఆశీర్వాదంతో బీఫాం అందుకుని ఒరుగల్లు తూర్పు ప్రజల అభిమాన నాయకుడిగా ఆశీర్వాదం పొందుతూ ప్రజలతో మేమకంగా కారుపై నుంచి ప్రజలకు ఆత్మీయంగా అభివాదం చేస్తూ ఎమ్మెల్యే నరేందర్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్‌తో కలిసి బట్టల బజార్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# గ్రామీణ ఆర్థిక సామాజిక స్థితులపై అధ్యయనం చేయడం భవిష్యత్తులో మీవిధి నిర్వహణకు దోహదపడుతుంది

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



గ్రామీణ ఆర్థిక సామాజిక స్థితులపై అధ్యయనం చేయడం భవిష్యత్తులో మీవిధి నిర్వహణకు దోహదపడుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సెంట్రల్ సెక్రటరియేట్‌లో కొత్తగా నియామకమై పని చేయుచున్న 25మంది అసిస్టెంట్ ఆఫీసర్లు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రెండు వారాలు శిక్షణలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మారుమూల గ్రామాలైన గంగారం, మేడిపల్లి, గొర్లవీడు, చెల్పూర్, కొడవటంచ గ్రామాలను 25మంది సభ్యులు ఐదు టీంలుగా ఏర్పడి 16తేదీ నుండి 20వ తేదీ వరకు అధ్యయనం చేయనున్నారని కలెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడి వారికి దిశానిర్దేశం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజర్ కుమార స్వామి, జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ప్రజా గ్రంథాలయంలో బాల కథా కార్యశాల

*భీమదేవరపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త:*



ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో బాల కథా కార్యశాల కార్యక్రమం తెలంగాణ స్టాంప్స్ రిజెస్ట్రేషన్ జెయింట్ ఇన్స్పెక్టర్ జనరల్ వేముల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం రెండు రోజులపాటు రెండు తెలుగు రాష్ట్రాల సుప్రసిద్ధ కవులు మేధావులు పాల్గొని నేటి విద్యార్థుల సమస్యలు ప్రభావాలు గురించి పిల్లల కోసం ఒక పుస్తకం పెద్దల కోసం ఒక పుస్తకల రూపొందించాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజోజు నాగభూషణం కుమ్మిడి గోవర్ధన్ రెడ్డి గ్రంథాలయ సభ్యులు గొల్లపల్లి లక్ష్మయ్య పల్లా ప్రమోద్ రెడ్డి డాక్టర్ మదుల్లాపురం తిరుపతి తాళ్లపల్లి వీరేశం చిదురాల శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల వెంకటయ్యను పరామర్శించిన రాజస్థాన్ ప్రొఫెసర్



*వరంగల్ అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

నగరంలోని శివసగర్ కు చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ బత్తుల వెంకటయ్యను నేషనల్ ఆయుర్వేద యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజస్థాన్ లోని బైపూర్ ఆయుర్వేద కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కనుకుంట్ల గోవర్ధన్ పరామర్శించారు. ఆర్ఎంపి బత్తుల వెంకటయ్య గత కొద్దిరోజుల నుండి నిమోనియా వ్యాధితో బాధపడుతూ సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యారు. బత్తుల వెంకటయ్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న డాక్టర్ కనుకుంట్ల గోవర్ధన్ ఆసుపత్రి చేరుకొని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని సంరక్ష ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పోలా నటరాజ్, ఇతర డాక్టర్లతో మాట్లాడి వెంకటయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. డాక్టర్ గోవర్ధన్ వరంగల్ నగరంలోని గోవిందరాజుల గుట్ట ప్రాంతానికి చెందిన వాస్తవ్యులు. ఆర్.ఎం.పి వెంకటయ్యను పరామర్శించిన వారొలో డాక్టర్ పోల నటరాజ్, డాక్టర్ తితరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## గ్రామీణ యువతకు సేంద్రియ వ్యవసాయం శిక్షణ

*ఖిలా వరంగల్ అక్టోబర్ 16 ప్రభాతవార్త:*



పీవీ నరసిహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవి ద్యాలయం పరిది లోనీ కృషి విజ్ఞాన కేంద్రం మమునూరు వ్యవసాయ క్షేత్రంలో గ్రామీణ యువతకు సేంద్రియ వ్యవసాయం పైన 7 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని డా.సౌమ్మ అధ్వర్యంలో ప్రారంభి ంచారు. ఈ కార్యమ్రంలో భాగంగా మొదటి రోజు సేంద్రియ వ్యవసాయంలో కలుపు నివారణ పైన యువతకు డా.మధు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన ప్రాంతం వారు శిక్షణను నిర్వహించారు. సేంద్రియ వ్యవసాయంలో కలుపు ప్రధాన సమస్య గా ఉందని, ఈ సమస్యను అదిగామించడానికి రైతులు యాంత్రీకరణ పద్ధతులు ఉపయోగించాలని సూచించారు. ప్రత్తి, వరి పంటలను ఆశించే వివిధ చీడ పీడలను, వాటిని నివారించే పద్ధతులను తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారించే పద్ధతుల పైన శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆహార భద్రత కమిషన్ కన్సల్టెంట్ డా.సారంగం, డా.గణేష్ మత్స్య శాస్త్రవేత్త, గ్రామీణ యువత మరియు దేశీ ఇన్పుట్ డీలర్స్ పాల్గొన్నారు.

జనగామ వార్త



# జనగామ నియోజకవర్గానికి సీఎం వరాలు

- చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు
- ఎన్నికల ముగింపు సభ చేర్యాల
- పల్లాను గెలిపించండి జనగామ ప్రగతిని నేను చూపిస్తా
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్‌లో చేరిన పొన్నాల లక్ష్మయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా బీఆర్ఎస్‌పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ సోమవారం జనగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుకొరకు ప్రజా ఆశీర్వాద సభను జనగామలో నిర్వహించారు. ఈమేరకు సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగామకు మంచి గుర్తింపు ఉందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ నుంచి వడ్లు అధికంగా పండిస్తారని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అడిగిన అభివృద్ధి గెలిచిన నెలలోనే ప్రణాళికను ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. చేర్యాల ప్రజల కోరిక మేరకు చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుసైతం చేస్తానని తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడు కొంతమంది వచ్చి చిల్లర మాటలు చెబుతూ ప్రజలను అయోమయానికి గురిచేస్తారన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును సరైన దారిలో వినియోగించుకోవాలని, మనం వేసే ఓటు మన తలరాతను మారుస్తుందని, అభివృద్ధి కావాలనే వారు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. జనగామ ప్రాంతంలో ఎప్పుడూ నీటికొరత, కరువు లేకుండా ఉండేందుకు కాళేశ్వరంతోపాటు దేవాదుల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. నదిలో నీరు ఉన్నా ఉండకున్నా జనగామలోని అన్ని చెరువుల్లో నీరు ఉంటుందని, ఒకప్పుడు జనగామలో నీరు లేక తిండి లేక అనేక ఇబ్బందులు పడేవారని ఇప్పుడు ఆ సమస్యలు లేకుండా పోయాయని ప్రత్యేకంగా తెలిఆరు. కేసీఆర్ ఉన్నంత వరకు ఏ సంక్షేమం ఆగదని, ప్రజల వద్దకే ప్రభుత్వం వెల్లుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడ చూసినా తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందని అన్నారు. ఎక్కడచూసినా ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలియచేశారు. భవిష్యత్‌లో జనగామ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఐటీ పారిశ్రామికంగా జనగామ అబివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటైన తరువాత ఆర్థికనిపుణులను పిలిపించి రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు రచించినట్లు తెలిపారు. ఈమేరకు జరిగిన సభలో కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన పొన్నాల లక్ష్మయ్య సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరా కేసీఆర్ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే బీజేపీ నాయకురాలు, జనగామ కౌన్సిలర్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి తోపాటు కౌన్సిలర్ బి.శ్రీను, మరికొందరు బీఆర్ఎస్ కండువాను కప్పుకున్నారు.

## అణగారినవర్గాలకోసం పాటుపడుతున్న వ్యక్తి సీఎంకేసీఆర్

– పొన్నాల లక్ష్మయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామలో నిర్వహించిన బీఆర్ఎస్‌పార్టీ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య చేరారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ పొన్నాల లక్ష్మయ్యకు పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ మానవీయ కోణానికి, బడుగువర్గాల అత్యున్నత అభివృద్ధి సాధనకోసం మరింత ప్రోత్సాహంగా వచ్చి ముందుకు తీసుకవచ్చి చరిత్రలో, దేశంలో ఇది అతిశయోక్తి కాదు. చిరకాల పరిచితులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, వేదికపై ఉన్న మిత్రులకు సభకు విచ్చేసిన సోదరీసోదరులకు నమస్కారాలు తెలిపారు. ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు, ఎన్నికల తరువాత రాజకీయ పార్టీలు ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ఒకసారి విశ్లేషిస్తే తాను 45సంవత్సరాలు కాంగ్రెస్‌పార్టీలో ఉండి అవమానానికి అవహేళనకు గురయ్యానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడు మాసాల్లో సకలజనుల సర్వే చేయించి దేశానికి స్ఫూర్తిదాయకమై ఈరోజు ఆ కులగణనమీద రాజకీయపార్టీలు ఎన్నికలు ఉన్నాయనే నేపథ్యంలో మాత్రమే ముందుకు తీసుకవచ్చాయని ఆయన పరోక్షంగా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. జనగామ అసెంబ్లీ నియోకవర్గంలో ఏడు రిజర్వాయర్లను నిర్మించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. బలహీనవర్గాలను అణగారిన వర్గాలను అణచివేస్తూ అవమానిస్తూ మోసం చేస్తూ అధికారం సంపాదించుకోవాలనే ఎత్తుగడలకు ధీటుగా సీఎం కేసీఆర్ కృషిచేసిన నేపథ్యం ఒకటన్నారు. చేస్తున్న అభివృద్ధి, అణగారిన వర్గాల కోసం కేసీఆర్ పాటుపడుతున్నారని, ఇందుకుగాను ఒక చారిత్రక అవసరాన్ని మనం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావును మూడవ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## మీ వల్లే మేం గెలుస్తున్నాం..!



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి దయాకర్‌రావు, జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఒకప్పటి కరువు ప్రాంతం ఇప్పుడు సస్యశ్యామలం అయ్యిందని, మిషన్ కాకతీయ పథకంతో చెరువులు బాగుపడి నీటితో నిండి కలకలలాడుతున్నాయని, అడుగంటిన భూగర్భజలాలు పెరిగాయన్నారు. సాగునీటితో అత్యధికంగ పంటలు పండుతున్నాయని, ఇంటింటికి నల్లాల ద్వారా మంచినీరు అందుతుందన్నారు. మెడికల్ కాలేజీ ఏర్పడిందని, జిల్లా వైద్యశాల, ప్రసూతి కేంద్రం వచ్చాయని, విద్య, వైద్యం ఆరోగ్యం సాగునీరు, మంచినీరు, రోడ్లు అన్ని అభివృద్ధి సంక్షేమరంగాలలో జనగామ అగ్రగామిగా నిలిచిందన్నారు. జనగామ జిల్లాలోని మూడునియోజకవర్గాలు గెలిచి వస్తామని, మిమ్మల్ని హ్యాట్రిక్ సీఎంగా నిలుపుతాం అని, మీ ముఖం చూసే మాకు ఓట్లు, మీ వల్లే మేం గెలుస్తున్నామని, మీరు చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్తుందని మీ ఆశీర్వాదం ఉండాలని, మీవల్లే ప్రజలు మమ్ములను ఆదరిస్తున్నారన్నారు. అదేవిధంగా అనుభవజ్ఞుడైన పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌పార్టీలో చేరడం మంచి పరిణామం అన్నారు. మేమందరం కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తన మీద నమ్మకంతో జనగామ అభ్యర్థిగా వెళ్లమనప్పుడు మండలాలకు వెళ్లినప్పుడు అందరూ నాయకులు కార్యకర్తలు తనను ఆశీర్వదించారని, వారీ ఆశీర్వాదం, ప్రేమ, నమ్మకం, నామీదకాదని, బీఆర్ఎస్ పార్టీమీద కేసీఆర్ మీద అన్నారు. కేసీఆర్ నమ్మకంతో ఇక్కడికి పంపించారని అందరూ కూడా తనను అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఈసందర్భంగా పల్లారాజేశ్వర్‌రెడ్డి కోరారు.

# ప్రజా సేవలో తపాలశాఖ



**రఘునాథపల్లి, అక్టోబరు 16 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని తపాల కార్యాలయంలో సోమవారం సేవింగ్స్ ఖాతా మేళా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హన్మకొండ పోస్టల్ సూపరింటెండెంట్ వి.హనుమంతు హాజరై మాట్లాడుతూ పోస్టల్ శాఖలో ఉన్నటువంటి వివిధ స్కీంల గురించి వివరించారు. సేవింగ్ బ్యాంక్ అకౌంట్ వడ్డీ నాలుగు శాతం, రికరింగ్ డిపాజిట్ వడ్డీ 6.7 శాతం, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ 8.2శాతం, మంత్లీ ఇన్‌కం స్కీం వడ్డీ 7.4శాతం, సుకన్య సమృద్ధి యోజన వడ్డీ 8శాతం, కిసాన్ వికాస పత్రం వడ్డీ 7.5శాతం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ వడ్డీ 7.1శాతం, మహిళా సమ్మాన్‌సేవింగ్ సర్టిఫికెట్ వడ్డీ 7.5శాతం, ఒక సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాలకు టర్మ్ డిపాజిట్ వడ్డీ 6.9శాతం నుంచి 7.5శాతం వరకు ఉన్నాయని తెలిపారు. ఈ మూడురోజులు జరిగే అకౌంట్స్ డ్రైవ్‌లో అధికంగా ఖాతాలు తెరిచి డివిజన్‌ను ఉన్నత స్థానంలో ఉంచాలని ఈ సందర్భంగా వారు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లను కోరారు. ఇవే కాకుండా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌పై వార్షికంగా 52శాతం బోనస్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌పై వార్షిక బోనస్ 48శాతం లభిస్తుందని, ఇవే కాకుండా ప్రధానమంత్రి సురక్షా భీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, టాటా, బజాజ్ సౌజన్యంతో యాక్సిడెంట్ గార్డ్ పాలసీలు, ప్రతీ పోస్టాపీసులో ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈస్ట్ సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ పి.అశోక్‌కుమార్, రఘునాథపల్లి సబ్‌పోస్ట్ మాస్టర్ పి.ప్రియాంక, మెయిల్ ఓవర్సీర్స్ భాస్కర్, పలువురు బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు పాల్గొన్నారు.

## అన్నిశాఖల సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలి

– పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**జనగామ టౌన్, అక్టోబరు 16 ప్రభాతవార్త :**

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్నిశాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి సజావుగా ఎన్నికలు పూర్తిచేయాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఎన్నికల నోడల్ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్నిశాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి సజావుగా ఎన్నికలు పూర్తిచేయాలని కోరారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని, ఇప్పటికే శిక్షణలు నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు పూర్తి చేయుటకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. సమావేశంలో డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సుహాసిని, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేకపూజలు

**చిల్పూర్, అక్టోబరు 16 ప్రభాతవార్త :**

మండలంలోని శ్రీపతిపల్లి, చిల్పూర్, మల్కాపూర్ గ్రామాలలో శ్రీదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. ఈసందర్భంగా భక్తిశ్రద్ధలతో కమిటీ సభ్యులు బంగిమఠం స్వర్తిక్ పూజారి ఆధ్వర్యంలో మాలలువేసి భక్తితో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల నవీన్, హరీష్,రవి, సురేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**– పల్లా గెలుపుకోసం అమ్మవారి సేవలో రాకేష్‌రెడ్డి..:**

చిల్పూర్ గ్రామంలో కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలువాలని కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి దుర్గామాత అమ్మవారిని కమిటీ సభ్యులకు అందచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా చిల్పూర్ గ్రామసర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ రూ.10వేలు అందచేశారని తెలిపారు. కార్యక్రమంలో అలుగు అశోక్, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కార్యకర్తలు సైనికుని వలె పనిచేయాలి



పాలకుర్తి, అక్టోబరు 16 (ప్రభాతవార్త) :
రాబోయే ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఝాన్సీరెడ్డి సమోంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు ప్రతీ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త సైనికునిలా పనిచేయాలన్నారు. అధికార పార్టీ భయభ్రాంతులకు గురిచేసినా భయపడవద్దని, మీకు అండగా మేము ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు వెంగళరావు, భైరు భార్గవ్, కొమురయ్య, అంజనేయులు, మాజీసర్పంచ్ మణెమ్మ, నాగమ్మ, శారద, చిరంజీవి, అంజయ్య, ఆగయ్య, నర్సయ్య, పరుశరాములు, బండమల్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ



పాలకుర్తి, అక్టోబరు 16 (ప్రభాతవార్త) :
మండలంలోని బమ్మెర గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వీరసోములు అనారోగ్యంతో మరణించడంతో సోమవారం మంత్రి దయాకర్‌రావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు శంకరయ్య, సుధాకర్, జోగుగోపి, రంగినేని సత్యనారాయణరావు, దివ్యాంగుల సేవాసమితినియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, రాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



తరిగొప్పుల, అక్టోబరు 16 (ప్రభాతవార్త) :
మండలకేంద్రంలోని స్థానిక గాంధీ విగ్రహం దగ్గర టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో పక్కన వెళ్లుతున్న బైక్‌పైకి దూసుకెళ్లిన సంఘటన సోమవారం జరిగింది. అశోక్ లేలాండ్ హన్మకొండ ప్రాంతానికిచెందిన టిప్పర్ కంకరను బచ్చన్నపేటలో అన్‌లోడ్ చేసి వస్తున్న క్రమంలో మూలమలుపు వద్ద పక్కన వస్తున్న మెరుగు శ్రీనివాస్ ద్విచక్రవాహనం పైకి దూసుకెళ్లడంతో వాహనం నుజ్జునుజ్జు అయినయింది. అదృష్టవశాత్తు శ్రీనివాస్ బైక్‌పై నుంచి దూకడంతో తృటిలో పెనుప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ గౌస్‌భాషా సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి ద్విచక్రవాహనం, టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## కిరణ్ పార్థీవ దేహనికి నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్ పొలసాని



గణపురం, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)
మండలంలోని అప్పయ్యపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మోరంచ వాగు వద్ద ఆదివారం విద్యుత్ మరమ్మతులు చేస్తూ ప్రమాదవశాత్తు స్థంభం పైనుండి పడి మరణించిన అన్‌మ్యాండ్ ఎంప్లాయన జనగాని కిరణ్ పార్థీవ దేహానికి భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పొలసాని లక్ష్మీనరసింహ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శలో కొండాపూర్ ఎంపిటీసీ మంద అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు ఐలోని రాంచంద్రా రెడ్డి, వడ్లకొండ నారాయణ గౌడ్, యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, హఫీజ్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ స్థంభంపై నుండి పడి అన్‌మ్యాండ్ కిరణ్ మృతి

గణపురం, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)



మండలంలోని అప్పయ్యపల్లి మోరంచ సమీపం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌తో పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి అన్‌మ్యాండ్ కార్మికుడు జనగాని కిరణ్ మరణించినట్లు ఎస్ఐ మచ్చ సాంభమూర్తి తెలిపారు. మృతుడి తల్లి పుష్పలీల ఫిర్యాదు మేరకు హన్మకొండకు చెందిన జనగాని కిరణ్ కొన్ని సంవత్సరాలుగా అప్పయ్యపల్లి సబ్‌స్టేషన్‌లో అన్‌మ్యాండ్ కార్మికుడిగా పని చేస్తూ ఆదివారం అప్పయ్యపల్లి మోరంచ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు పైనుండి పడి తలకు,నడుముకి దెబ్బలు తగలడతంఓ. అక్కడే ఉన్న స్థానికులు వరంగల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తన కుమారుడు మరణించినట్లు, మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని తల్లి తెలిపింది. మరణించిన కిరణ్ తల్లి పుష్పలీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాంభమూర్తి తెలిపారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



మొగుళ్లపల్లి, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)
మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి గన్నారపు దివ్య, వాలీబాలన క్రీడలో అండర్-17ఏజ్ గ్రూపులో భూపాలపల్లి జిల్లా తరపున ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గుండెల్లి రాజయ్య తెలియజేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ నరహరి పద్మ-వెంకట్ రెడ్డి, ఎస్ఎంసీ ఛైర్మన్ అశ్ల గోపాల్ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు కే.రవీందర్, ఎంపికైన దివ్యను, వ్యాయామ ఉపాధ్యాయుడు గుండెల్లి రాజయ్యను అభినందించారు.

## మృతుల కుటుంబాలకు పుట్ట శైలజ పరామర్శ

కాటారం, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)
కాటారం మండలంలో పలు కుటుంబాలను మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు సతీమణి, మంథని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ సోమవారం పరామర్శించారు. మండలంలోని దామరకుంట గ్రామంలో ఇటీవలే మృతి చెందిన పల్లె రాజమ్మ, గంగాపురి గ్రామంలో గోనె పద్మ చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు స్థానిక నాయకులు,ఉన్నారు.

# పాలకుర్తి వార్త

## ఎన్నికలకు సంబంధించి కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

జనగామ, అక్టోబరు 16 (ప్రభాతవార్త) :
ఎన్నికల నిర్వహణకు సంబంధించి జనగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్, కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసినట్లు జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2023 సందర్భంగా జనగామ జిల్లాలోని ఆర్ఓ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్, కంట్రోల్‌రూం ఏర్పాటు చేశామన్నారు. జనగామ రెవెన్యూ డివిజన్‌పరిధిలో ఎన్నికలకు సంబంధిచి ఎలాంటి ఫిర్యాదులు సమస్యలు సందేహాలు ఉన్నా కంట్రోల్ రూంలో ఉన్న ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్ 7416784671 ను సంప్రదించాల్సిందిగా కోరారు.

## శ్రీగాయత్రిదేవి అలంకరణలో చండిక అమ్మవారు

పాలకుర్తి, అక్టోబరు 16 (ప్రభాతవార్త) :



శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమవారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య మహా వైభవోపేతంగా నిర్వహించారు. రెండవరోజు చండిక అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి చండి హోమం నిర్వహించారు. భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లగుట్టలో బూత్ కమిటీ సమావేశం



చిల్పూర్, అక్టోబరు 16 (ప్రభాతవార్త) :
మండలంలోని పల్లగుట్ట గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులు, చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు పాల్గొని స్టేషన్‌ఘన్‌పూర్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుకగా ఇద్దామని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈరోజు గ్రామాలు అభివృద్ధి బాటలో ఉన్నాయంటే అది కేసీఆర్ పాలన వల్లనే సాధ్యమైందని, మన అభ్యర్థి కడియం ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు

తరిగొప్పుల, అక్టోబరు 16 (ప్రభాతవార్త) :
మండలకేంద్రంలోని ఏన్యానాయక్ తండా వద్ద పోలీసులు సోమవారం సాయంత్రం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా భోజ్యతండా గ్రామానికిచెందిన బానోతు సోమ్లా తన ద్విచక్ర వాహనంపై అక్రమంగా మద్యం తం లిస్తుండగా పట్టుబడగా ద్విచక్రవాహనాన్ని, పట్టుబడిన లిక్కర్‌ను సీజ్‌చేసి ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తు అక్రమంగా మద్యం రవాణా కింద కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నరేష్ తెలిపారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## గండ్రకు బి ఫాం అందజేసిన కేసిఆర్



**భూపాలపల్లి, అక్టోబర్16, ప్రభాతవార్త**

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డికి సీఎం కేసిఆర్ టికెట్ కేటాయించగా సోమవారం బి ఫాంను అందజేశారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసిఆర్ బీ ఫాంను గండ్ర వెంకటరమణారెడ్డికి అందజేయటం జరిగింది. దీంతో గత కొంత కాలంగా బిఆర్ఎస్ టికెట్ విషయంలో కొనసాగుతున్న సందిగ్ధంకు తెరపడింది. గండ్ర వెంకటరమణారెడ్డికి టికెట్ కేటాయించటంతో పాటు బీ ఫాంను అందజేయటంలో నియోజక వర్గంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగారు.

## సర్క్యూలర్ ప్రకారం వాటాను చెల్లించాలి



**కోల్‌బెల్ట్, అక్టోబర్16, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ విడుదల చేసిన సర్క్యూలర్ ప్రకారం లాభాల వాటాను కార్మికులకు చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికులకు ఈ రోజు చెల్లించాల్సి న లాభాల వాటాను ఎన్నికల కోడ్ నెపంతో నిలిపి వేయటం సరికాదని, ఎన్నికల కోడ్‌కు ముందు యాజమాన్యం ఈనెల 4న ప్రకటించినందున ఎటువంటి వాయిదాలు లేకుండా చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు టి శ్రీనివాస్, రమేష్, ఐలయ్య, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీఎంకు వినతి పత్రం అందజేసిన టీబీజీకేఎస్ నాయకులు



**భూపాలపల్లి, అక్టోబర్16, ప్రభాతవార్త**

సింగరేణి కార్మికులకు 32 శాతం లాభాల వాటాను వెంటనే చెల్లించాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌కు సోమవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచీ ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికులకు 32 శాతం లాభాల వాటాను ఈనెల 16న చెల్లించనున్నట్లు సర్క్యూలర్‌ను జారీ చేసిందని, ఎన్నికల కోడ్ పేరుతో నిలిపివేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులకు రావల్సి న వాటాను తక్షణమే వారి ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందం, మెతుకుపల్లి సమ్మిరెడ్డి, గౌరిపతిశర్మ, జగత్‌రావు, మల్లారెడ్డి, సాంబయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కో-కో పోటీలలో ఉత్తమ ప్రతిభ



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

ఈనెల 13న వనపర్తి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి కో-కో పోటీలలో భూపాలపల్లి జిల్లా నుండి ఇస్సి పేట ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్ మహేష్ పాల్గొని మూడో స్థానం పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈసందర్భంగా పాఠశాలకు పిఇటీ సురేష్, ప్రధానోపాధ్యాయురాలు కే.రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# భూపాలపల్లిలో గెలిచేది కాంగ్రెస్

-గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

-గణపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన గండ్ర



**గణపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజకవర్గంలో జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీతో గెలిచి చూపిస్తామని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలకేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి మాయమాటలను పట్టించుకోకుండా బిఆర్ఎస్‌ని తుక్కుతుక్కుగా ఓడించి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లిఖార్జున్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ, దూడపాక దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు లాభాల వాటా వెంటనే చెల్లించాలి

**భూపాలపల్లి, అక్టోబర్16, ప్రభాతవార్త**



సింగరేణి కార్మికులకు లాభాల వాటాను వెంటనే చెల్లించాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) భూపాలపల్లి ఏరియా కమిటి ఆద్వర్యంలో సోమవారం గనులు, డిపార్ట్‌మెంట్‌లలో కేంద్ర కమిటీ పిలుపు మేరకు సింగరేణి కార్మికులకు లాభాల వాటా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్స రంలో 32832 కోట్ల టర్నోవర్ వచ్చిందని, ఈ ఏడాది ఎప్రిల్‌లో జరిగిన బోర్డు సమావేశంలో ప్రకటించిందన్నారు. నిఖర లాభాలు 2222 కోట్లు రాగా కార్మికులకు 32 శాతం వాటాను రూ711.18 కోట్లు చెల్లిస్తున్నట్లు ప్రకటించటం జరిగిందని వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ రాక ముందే లాభాల వాటాను ప్రకటించినందున ఎటువంటి జాప్యం లేకుండా కార్మికులకు వాటాను చెల్లించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, కార్యదర్శి వి సుజేందర్, నాయకులు ఓరం లక్ష్మన్, అల్లం శ్రీనివాస్, కే భాస్కర్, అన్నం శ్రీనివాస్, మల్లారెడ్డి, పని రమేష్, కొత్తూరి మల్లేష్, సమ్మయ్య, రాజు, సాగర్, అటుకుల రాజిరెడ్డి, తాండ్ర మొగిలి, సదానందం, సాంబయ్య, కెక్కెర్ల కార్తీక్, పాండ్రాల మల్లేష్, పునీత్, ప్రవీణ్, బ్రహ్మాచారి, ఎండి యూసుఫ్, కదారి శంకర్, డి మల్లేష్, అడప రాజు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసికి పెరుగుతున్న కార్మికుల మద్దతు





**కోల్‌బెల్ట్, అక్టోబర్16, ప్రభాతవార్త**

సింగరేణిలో ఐఎన్‌టియుసి మద్దతు పెరుగు తుందని, ఇందులో భాగంగా ఇతర సంఘాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున చేరుతున్నట్లు భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య వెల్లడించారు. సోమవారం ఐఎన్‌టి యుసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్ర మంలో భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, పీసీసీ సభ్యులు చల్లూరి మదు, ఐఎన్‌టియుసి సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ నర్సి oహారెడ్డి, జనరల్ సెక్రటరీ లక్ష్మిపతిగౌడ్ హాజరు కాగా ఏఐటియుసి నుండి బొర్ర రాంబాబు, ఊకే నాగరాజు, పట్టం సురేష్, రంజిత్, కిషోర్, వీరకుమార్, సీనియర్ నాయకులు నవీన్‌కుమార్, రాయగట్టు, ప్రకాష్, వెంకటేష్‌తో సహా మొత్తం 200 మంది ఐఎన్‌టియుసిలో చేరారు. ఈ సందర్భంగా జోగ బుచ్చయ్య మాట్లాడుతూ ఇతర సంఘాలకు చెందిన వారు ఐఎన్‌టియుసిలో చేరుతున్నారని, రానున్న రోజులలో కొత్తగా చేరుతున్న వారికి సముచిత స్థానం కల్పిస్తామని వెల్లడించారు. వచ్చే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గెలవటం ఖాయమని, సింగ రేణిలో ఓడిపోతామనే నెపంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసునూటి రాజేందర్, రాజేష్‌ఠాకూర్, వేణుగోపాల్, సంది జనార్ధన్, బి రాములు, బండి శ్రీనివాస్, పొనగంటి క్రిష్ణ, సిహెచ్ గట్టురాజు, బండి వెంకటేష్, కూతురు కుమార్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గండ్ర సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**గణపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మండలకేంద్రం నుండి ల్యాడల్లా సమ్మయ్య, బూర రాజగోపాలన, బొడిగె శివ, రక్షిత్ మచ్చిక, పసునూటి వెంకటేష్, బోల శ్రీకాంత్, నూనెగంటి రజనీకాంత్, ఎండి గౌస్, దండుగుల రవీందర్, గంధం రవి, మల్లేష్, గడ్డం కృష్ణ, బోయ మహేష్, గడ్డం హనుమంతు, రోలపాటి కురుమయ్య, పల్లె పరమేశ్వర్, గాంధీనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి కిరణ్, పొన్నాల అన్నారెడ్డి, మేకల ఐలయ్య యాదవ్, సంఘం ఉపాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, ముత్యాల రాజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ, యూత్ అధ్యక్షుడు అప్పాల శ్రీనివాసన యాదవ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు బాల మల్లేష్, ఉపాధ్యక్షుడు గంధం సుధాకర్, సీనీయర్ నాయకులు దూడపాక దుర్గయ్య, మార్క కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటాను కార్మికుల ఖాతాల్లో జమచేయాలి

**భూపాలపల్లి, అక్టోబర్16, ప్రభాతవార్త**



కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 16న లాభాల వాటాను ఖాతాల్లో జమ చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5,6, ఓసీపీ 03, ఏరియా ఆసుపత్రిలో ఏఐటియుసి ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం అధికారులకు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 శాతం లాభాల వాటాను ప్రకటించిన యాజమాన్యం ఇప్పుడు ఎన్నికల కోడ్‌ను సాకుగా చెప్పి మభ్యపెట్టడం సరికాదన్నారు. ముందుగా అనుకున్న ప్రకారం ఎన్నికల కోడ్‌కు ముందే ప్రకటించి సర్క్యూలర్ జారీ చేసినందున కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఎన్నికలకు సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఎటువంటి సంబంధం లేదని, వారి ఖాతాల్లో వాటాను జమచేయని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, ఆసిఫ్‌పాష, దోర్నాల తిరుపతి, గోవిందుల తిరుపతి, కృష్ణమూర్తి, రాజన్న, శ్రీను, ఎల్ శంకర్, విజేందర్, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, తాళ్ల పోశం, నల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబాల త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనం




*గార్ల, అక్టోబర్16 (ప్రభాతవార్త):* శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆశ్వయుజ శుద్ధ విదియ సోమవారం మండలంలో పలుగ్రామాలలోని శ్రీదుర్గాదేవి మండపాలలో శ్రీదుర్గాదేవి అమ్మవారు శ్రీబాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శమిచ్చారు. మండల పరిధిలోని స్థానిక ఏవిఆర్ ఫంక్షన్‌హాల్ సమీపంలో, సమతాహైస్కూల్ ఆవరణం, పూమ్యతండా, మర్రిగూడెం, శేరిపురం మర్రిగూడెం, గోపాలపురం, పినిరెడ్డిగూడెం, తదితర గ్రామాలలో అమ్మవారి మాలధారణ స్వాములు, భక్తులు మండలపాలు నిర్మించి వేదపండితుల మంత్రోత్సారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీదుర్గాదేవి మండపంలో వేదపండితులు చల్లా రామశాస్త్రి, కాందూరి లక్ష్మీనారాయణ చారిలు పండితులు ఉదయం మండపంలో అమ్మవారికి అష్టోత్తర, సహస్రనామార్చనలతో భక్తులు, అమ్మవారి మాలధారణ ధరించిన స్వాములు నిష్ఠగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాద వితరణ, నిర్వహించారు. మర్రిగూడెంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అమ్మవారి మండపంలో అమ్మవారికి పసుపు కుంకుమ భక్తిగా సమర్పించి గాజులతో అలంకరించి పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేదపండితులు మంత్రోత్స హారణలతో అమ్మవారికి మాలధారణ స్వాములతో పల్లకీసేవ నిర్వహించారు. నవరాత్రులలో భాగంగా ఉదయం గణపతిపూజ, అమ్మవారికి అభిషేకం, అమ్మవారి పూజ ప్రారంభం, తీర్థప్రసాదాల వితరణ, సాయంత్రం మూలవిరాట్ అమ్మవారికి నిత్యార్చన, హోమం, పూజాకార్యక్రమం, పవళింపు సేవలు నిర్వహించబడునని పూజాకార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు ప్రాప్తులు కాగలరని కమిటి, భక్తబృందం కోరారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల మండపాల శ్రీదుర్గాభవాని భక్తబృందం, అమ్మవారి మాలధారణ స్వాములు, భక్తులు, తదితరులున్నారు.

## కార్మికుల సంక్షేమాన్ని మేనిఫెస్టోలో చేర్చాలి



*గార్ల, అక్టోబర్16 (ప్రభాతవార్త):* సంఘటిత, అసంఘటిత రంగకార్మికులను ఓట్లకే పరిమితం చేసి ఆలోచిస్తున్న పార్టీలు, వారిసంక్షేమాన్ని ఆలోచించని మేనిఫెస్టోలు ఎందుకని అటువంటి పార్టీలనురానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని సిఐటియు రాష్ట్రనాయకురాలు కాసు మాధవి అన్నారు. స్థానిక మంగపతిరావు భవన్‌లో నిర్వహించిన సిఐటియు మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆమే పాల్గొని మాట్లాడారు. చాలీచాలనీ వేతనాలతో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తు వెట్టిచాకిరి చేస్తున్న పంచాయితీ కార్మికులు, అలాగే అంగన్‌వాడీలు, ఆశాకార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, వివిఏలు విధులను సక్రమంగా నిర్వహజస్తున్నా పనితగిన వేతనాలు ప్రభుత్వాలు చెల్లించడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం నిత్యం అడ్డల మీదకి వచ్చి పనులు వెతుకుంటున్న కూలీలు, హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, రిక్షాకార్మికుల సంక్షేమం కోసం ఏప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. లక్షలరూపాయల పెట్టుబడి పెట్టి ట్రాలీ, ఆటో, గూడ్స్ వాహనాలు కొని ఒకవైపు ఇందనం రేట్లు పెరిగిపోతున్నా నడుపుతు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో నెట్టుకోస్తున్నా కార్మికులను కేవలం ఓట్లకోసమే పరిమితం చేయడం బాధాకరమైన విషయమన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తు లేబర్‌కోడ్‌లను తెచ్చిందని, రాష్ట్రంలో కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సమ్మెలు చేసే హక్కులను హరిస్తు నియంత పాలన కొనసాగిస్తుందని, కార్మికులకుఅ ండగా నిలిచే పార్టీలనే గెలిపించుకతీరాలని సూచించారు. మౌలానా అధ్యక్షతన ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, వివిధ రంగాల యూనియన్ మండల నాయకులు జడశ్రీను, లాలు, రవీందర్, భిక్షం, అశోక్, వీరన్న, శ్రీనివాస్, నాగమణి, ఉమా, లక్ష్మీ, రమా, తదితరులున్నారు.

## కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలి



*గార్ల, అక్టోబర్16 (ప్రభాతవార్త):* కాంగ్రేస్‌పార్టీ అధికారంలో లేకపోయినా కష్టకాలంలో సైతం పార్టీనే నమ్ముకుని, పార్టీఎజెండా మోస్తు కార్యకర్తలకు అండగా నిలుస్తు పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికే నియోజకవర్గంలో ప్రాధాన్యత ఇవ్వాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రేస్‌పార్టీ నాయకురాలు, సీతంపేట ఎంపిటిసి, నియోజకవర్గ ఎమ్మెల్యే ఆశావాహులు గుండెబోయిన నాగమణి సోమవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. గత రెండు పర్యాయాలు కాంగ్రేస్‌పార్టీ అభ్యర్థిగా నిలబడగా అహర్నిషలు కృషి చేసి గెలిస్తే గెలిపించిన పార్టీకి ద్రోహం చేస్తు అభివృద్ది పేరుతో పార్టీ పిరాయించి టిఆర్ఎస్ పార్టీలో చేరి నియోజకవర్గ ప్రజలను మోసం చేశారన్నారు. వీరివలన పార్టీకి, ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లిందని అటువంటి నష్టాలు పార్టీకి, కాంగ్రేస్‌పార్టీనే నమ్ముకొని ఓట్లువేసి గెలిస్తున్న ప్రజలు నమ్మకద్రోహానికి మరోసారి గురికాకుండా నిజాయితీ గల అభ్యర్థులకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆమే కోరారు. గత ఐదు సంవత్సరాల కాలం నుండి ఎంపిటిసి స్థాయిగా పార్టీ తరుపున ప్రజల సమస్యలపై అధికార టిఆర్ఎస్ పార్టీపై అలుపెరగని పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఆదివాసీ సమాజం నుండి నాలాంటి యువనాయ కురాలుకు ఇల్లందు నియోజకవర్గం నుండి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యన్నతికి ఎంతగానో కృషి చేస్తానని పార్టీ పెద్దలను అభ్యర్థించడం జరుగుతుందన్నారు.

## ప్రజలు మార్పును కోరుకుంటున్నారు



*గార్ల, అక్టోబర్16 (ప్రభాతవార్త):* రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాసంక్షేమాన్ని విస్మరించి గత9యేండ్లు చేసిన నియంత పాలనతో ప్రజలు విసిగి పోయారని ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, రాష్ట్రం కాంగ్రేస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రేస్ నాయకురాలు, ఇల్లందు శ్రీలక్ష్మీ గ్యాస్ ఏజన్సి నిర్వహకురాలు భుక్య ప్రవంతి ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రేస్‌పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన ఆరుగ్యారంటీ ప్రజల సంక్షేమ పథకాల ప్రచారంలో భాగంగా సోమవారం మండల పరిధిజ మర్రిగూడెం గ్రామపంచాయితీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమే మాట్లాడుతు కాంగ్రేస్‌పార్టీ అధికారంలో లేకున్నా ప్రజల మధ్యనే తిరుగుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తు ప్రజాసంక్షేమాన్ని విస్మరించావని ఆరోపించారు. కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన ఆరు సంక్షేమ గ్యారంటీ పథకాలను అధికారంలోకి రాగానే వెంటనే అమలు చేయడంఖాయమన్నారు. అధికార పార్టీ ఎన్ని ఎత్తుకు పై ఎత్తులు వేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని ఎదురుచూ స్తున్నారని, ఇల్లందు నియోజకవర్గం కాంగ్రేస్ పార్టి కంచుకోటని నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రేస్‌పార్టీ విజయం సాధిస్తుం దని ఆమే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ నాయకులు బోడ మంగిలాల్, రాంజీ, మంజీ, తదితరులున్నారు.





మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు



## ప్రజల్లో ఉండేవారికే టికెట్‌లు కేటాయించాలి



*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్16, (ప్రభాతవార్త)* ప్రజల్లో ఉండి వారి కష్టసుఖాలు తీర్చేవారికే కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించాలని మండలంలోని వి.యస్ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల ఎంపికపై అన్నివిధాలుగా గ్రామస్థాయిలో ప్రజా సర్వే ప్రకారమే టికెట్లు కేటాయించాలన్నారు. ఢిల్లీస్థాయిలో పరపతి ఉన్నంత మాత్రాన వారికి టికెట్ కేటాయిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల లింగన్న, రవి, సురేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఓపెన్ పరీక్షలు

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్16, (ప్రభాతవార్త)* మహబూబాబాద్ జిల్లాలో టాస్ ఓపెన్ ఇంటర్మీడియట్, పదొవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని బాలికల పాఠశాలలో 65మందికి గాను 57మంది హాజరయ్యారు. పదొవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 73మందికి గాను 54మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సంబందిత పాఠశాలలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణలో రెండు సెంటర్‌లలో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎసిజిఈ మందుల శ్రీరాములు ఉన్నారు.

## బీఫామ్‌తో వస్తున్న మల్లయ్యయాదవ్‌కు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం

*మోతె, అక్టోబర్ 16, (ప్రభాతవార్త):* బీఫామ్‌తో వస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు మోతె మండల బీఆర్ఎస్ శ్రేణులు గుంజలూరు స్టేజి వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం గుంజలూరు స్టేజి నుండి కోదాడ వరకు బైక్, కార్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోదాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధి ఐదేళ్లలో చేసి చూపామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కేసీఆర్ మేనిఫెస్టో చూసి ప్రతి పక్షాలు వణికల పద్దాయన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇటువంటి ప్రజా సంక్షేమ మేనిఫెస్టో ప్రకటించలేదన్నారు.

మీ అభిమానం చూసే కేసీఆర్ రెండోసారి బీఫామ్ ఇచ్చి ఆశీర్వదించారని భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా పంపించాలన్నారు. ఇదే అభిమానం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీపై ఉంటుందని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, సర్పంచుల పోరం అధ్యక్షులు పోనుగోటి నరసింహారావు, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, మిక్కిలి నేని సతీష్, సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జానీ పాషా, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, దేవుల, రామకోటయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేయోభిలాషులు, మల్లన్న, యువసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడితండాలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

నెల్లికుదురు, అక్టోబర్ 16,ప్రభాతవార్త



మండలంలోని బడితండా గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం స్థానిక పిహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు సూఫర్‌వైజర్ మంగమ్మ,ఎర్రబెల్లిగూడెం పల్లె దావఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవళి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గ్రామాల్లో విషజ్వరాలు (వైరల్ జ్వరాలు)ప్రభలకుండా ముందుస్తుగా గ్రామాల్లో వైద్య ఆరోగ్య శిభిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామానికి చెందిన 50మందిని పరిక్షించి వారికి కావల్సిన మందులను అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం రమాదేవి,అశాలు బాగ్యమ్మ,సుగుణ,కళమ్మ,మున్ని,మున్వర్‌బేగం,సుజాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌డీలర్‌కు పుత్ర వియోగం

నెల్లికుదురు, అక్టోబర్ 16,ప్రభాతవార్త

మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన రేషన్ డీలర్,ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు బాదం ఉప్పులయ్య కుమారుడు శ్రవణ్‌కుమార్ అనారోగ్యంతో మృతిచెందటంతో పలువురు రేషన్ డీలర్లతోపాటు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య,నారబోయిన మల్లయ్య,గువ్వ శ్రీనులు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పాలకూర్తి గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తాం

పెద్దవంగర,అక్టోబర్ 16, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని అవుతాపురం, ఉప్పరగూడెం, పోచంపెల్లి,గంట్లగుంట గ్రామాల్లో ఇంటింటికి గడపగడపకు బిజేపి ప్రచార కార్యక్రమాల్లో బాగంగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ....పాలకూర్తిలో బిజేపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.బిఆర్ఎస్,కాంగ్రేస్ పార్టీలో ప్రజలకు ఎన్ని ప్రలోబాలకు గురిచేసినా ఓటు మాత్రం బిజేపికే వేయడానికి సిద్దం అయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షులు రంగు రాము,మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, ఉడుత శ్యాం,కోట కుమార్,పనికర యాకయ్య,కట్టోజ్ భాస్కర్,జాటోతు శంకర్,జలగం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన బిఆర్ఎస్ మేనిఫెస్టో సంబరాలు

గోవిందరావుపేట ప్రభాతవార్త:

పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ మానిఫెస్టోను తయారు చేశారని గోవిందరావుపేట బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్ అన్నారు. పేదల సంక్షేమ పథకాల ద్వారా ఇచ్చే ప్రయోజనాన్ని పెంచి అన్ని వర్గాల వారిని ఆదుకునే విధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మానిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గోవిందరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు చేపట్టారు. ఇందులో భాగంగా గోవిందరావుపేట చౌరస్తాలో బాణాసంచా కాల్చి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ.. మరో మారు పేదల సంక్షేమమే ధేన్యంగా కేసీఆర్ మానిఫెస్టోను తయారు చేసినట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసమే బిఆర్ఎస్ మానిఫెస్టో రూపొందించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ములుగు జిల్లా, గోవిందరావుపేట మండలం తరపున ప్రత్యేక కృజత్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి మధుసూధన్ రెడ్గి, గోవిందరావుపేట రైతు బంధు కోఆర్డినేటర్ నెమలి బాలకృష్ణ, ములుగు జిల్లా సోషల్ మీడియా కోరాఇనేటర్ పృధ్వీరాజ్ ఉట్ల, ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, ఎండి బాబర్, మండల కో ఆప్షన్ సభ్యుడు డాక్టర్ హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్‌కే టికెట్ రావడం హర్షనీయం

నర్సింహులపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త



స్థానిక డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కే తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసిఆర్ బి..ఫారం ఇవ్వడం హర్షనీయమని మండలంలోని గోల్‌బొడ్కా తండాకు చెందిన నాయకులు బానోతు కిషన్‌నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం హైద్రాబాద్‌లోని రెడ్యానాయక్ స్వగృహానికి వెళ్ళి జిల్లా నాయకులు టేకుల యాదగిరిరెడ్డితో కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రేస్ పార్టీలోకి బిఅర్ఎస్‌యకులు

నెల్లికుదురు,అక్టోబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన బిఅర్ఎస్ నాయకులు గొల్లపెల్లి శేషగిరి,పెరుమాండ్ల మధు సోమవారం మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్,నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,శీలం మదు,కిషన్‌రావు, కిషన్‌నాయక్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

మండలంలోని రోహీర్, శంకరాజపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కురుము శ్రీనివాస్ ఆత్మూరి రాంబాబు ఆధ్వర్యంలో చేరికల కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకులమర్రి లక్ష్మీనరసింహారావు, మూడు మండలాల ఇన్చార్జి మెట్టు శ్రీనివాస్, ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూనూరి మహేష్ గౌడ్ ఈ చేరికల కార్యక్రమానికి హాజరైనారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహా చేతుల మీదుగా బిజెపి పార్టీ ములుగుజిల్లా అధ్యక్షులు కావిరి అర్జున్‌తో పాటుగా అర్జున్ ఆధ్వర్యంలో 100మంది బిజెపి కార్యకర్తలు నాయకులకు కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. శంకర్‌రాజు పల్లి గ్రామం నుండి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆతుకూరి రాంబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి 50మంది బిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కావిరి అర్జున్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను చూసి ఆకర్షితులై నాతో పాటు బిజెపి పార్టీలో తిరుగుతున్న ప్రతి కార్యకర్త కూడా కేసిఆర్ యొక్క పథకాలకు సోమవారం బిజెపి నుండి బిఆర్ఎస్‌లోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..కావిరి అర్జున్ బృందానికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలాగ కాపాడుకుంటానని కడుపులో పెట్టి చూసుకుంటానని ఏ అవసరం వచ్చిన ప్రతి కార్యకర్తకు అండగా నేనుంటానని మన ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కేసిఆర్‌కి మనం ఎమ్మెల్యే అభ్యర్థిని బహుమతిగా పంపించాలపి వారు మాట్లాడారు. శంకరాజుపల్లి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరినవారు రోహిర్ నుండి కె శేఖర్, ఎం లక్ష్మినారాయణ, రాజు, నరసింహులు, సందీప్, రమేష్, నరేష్, లక్ష్మణ్, అంకుమల్లు నరసింహులు, రంజిత్, రాజేష్, రమేష్, నవీన్, దుర్గారావు, హనుమంతు, సురేష్, సాయికుమార్, లక్ష్మినారాయణ, శంకరాజుపల్లి తాండ్ర మహేష్, అతుకురి దాసు, బాబు, అతుకురి సోహన్, సతీష్, మహేష్, వేణు, ఎర్రయ్య, నాగేష్, సమ్మయ్య, ఎల్లయ్య, పెంటయ్య, పోచయ్య, రామ్మూర్తి, రామక్క, బతుకమ్మ, కృష్ణ, నరేష్, ఈ కార్యక్రమంలో రొయ్యూరు సర్పంచ్ సమత ఈశ్వర్, ఎంపిటీసీ జాడి లక్ష్మినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుము శ్రీనివాస్, ఆత్మూరి రాంబాబు, కొండ గొర్ల తిరుపతి, సీనియర్ నాయకులు కూనూరి చిరంజీవి, రొయ్యూరు ఉపసర్పంచ్, అల్లంల చంటి, దేవులపల్లి సమ్మయ్య, నూకల లక్ష్మి నారాయణ, కాళ్ల రామకృష్ణ, ఎండి ఆరిఫ్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కాంగ్రేస్ మేనిపెస్టోను కేసిఆర్ కాఫీ కొట్టాడు

- కాంగ్రేస్

నెల్లికుదురు, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ఎన్నికలొచ్చినప్పుడల్లా కాంగ్రేస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అమలు చేస్తామన్న మేనిపెస్టోలో పేర్కొన్న పథకాలనే కాపికొడ్తు ముఖ్యమంత్రి కేసిఅర్ ముందుకెళ్తున్నాడని,కేసిఅర్‌ను,కేసిఅర్ పథకాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండలంలోని మదనతూర్తి గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా కొప్పు జనార్దన్‌ను అదేవిదంగా మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులుగా పల్లె యాకయ్యలను ఏకగ్రీవంగా నియామకం చేసి సంబందిత నియామకపత్రాలకు అందచేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్,నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,శీలం మదు,కిషన్‌రావు, కిషన్‌నాయక్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి దళితబిడ్డ జెల్ల సోమయ్య

నెల్లికుదురు, అక్టోబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన బిఅర్ఎస్ నాయకులు,స్థానిక పిఏసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య పార్టీకి రాజీనామ చేసి,సోమవారం హైద్రాబాద్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు థాక్రే సమక్షంలో కాంగ్రేస్ పార్టీ తీర్థం పుచ్చుకుని సొంతగూడికి వెళ్ళారు.ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ...కాంగ్రేస్ పార్టీ చేస్తున్న విధానాలకు అకర్షితుడనై,సోనియాగాంధీ నేతృత్వంతో చేపట్టిన 6గ్యారెంటీ స్కీంలు ప్రజలకు ఇష్టంగా ఉన్నందున ప్రజల పక్షాన తాను స్వంతగూటికి చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.తనకు దళితబంధు జాబితాలో పేరు ఉన్నప్పటికి దళితబంధుకు తలొగ్గకుండా తాను మాతృసంస్థలో చేరుతున్నామన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషిచేయనున్నామన్నారు.తనతోపాటు మరో 20మందితో పార్టీలో చేరినట్లు తెలిపారు.

# ఆరు గ్యారంటీలపై అవగాహన నిర్వహించిన జంగా రాఘవరెడ్డి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
పట్టణంలోని 9వ డివిజన్‌లో ఐకె గార్డెన్‌లో నిర్వహించిన ఆరు గ్యారంటీ పథకాలపై డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మహిళా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్లమెంట్ అబ్సర్వర్ ఉత్తమ్‌రావు డాల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రస్తుతం కేవలం ఒకే కుటుంబానికే లబ్ధి జరిగిందన్నారు. తెలంగాణ ప్రజల కష్టాలు చూసి చెలించిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఆరు పథకాలను ప్రవేశపెట్టారని కాబట్టి మీరందరు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నవంబర్ 30 నాడు జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెల్పించాలని మహిళలను కోరారు. మహిళా శక్తి అండగా ఉంటే ఎంతటి యుద్ధంనైనా గెలువచ్చునా కాబట్టి మహిళలు అందరు సోనియాగాంధీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌ని ప్రజలు నాలుగు సార్లు ఓట్లు వేసి గెల్పిస్తే తను ప్రజలికి చేసింది ఏమీ లేదని ఇప్పటి వరకు నియోజకవర్గ ప్రజల కనీస అవసరాలు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, బస్తీల అభివృద్ధి, వదర ప్రభావానికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలా ఒకటి కూడా నెంవేర్చలేదన్నారు. తన సొంత లాభం కోసం వినయ్‌భాస్కర్ పనిచేస్తున్నారన్నారు. జంగా రాఘవరెడ్డి తనని రాభోయే ఎన్నికలల్లో పశ్చిమ ఎమ్మెల్యే గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల కష్ట



సు:ఖాల్లో తోడు ఉంటానని ఈ నియోజకవర్గంలోని తన సొంత నిధులతో ఒక్క కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ ఒక్క స్కూల్ ఏర్పాటు చేసి ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంటేస్టెడ్ కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి

-డిప్యూటి సెక్రటరీ ప్రమోద్‌కుమార్



**రాయపర్తి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
విద్యార్థి దశ నుండే క్రీడలతో పాటు చదువులో రాణించాలని గురుకుల స్టేట్ డిప్యూటి సెక్రటరీ ప్రమోద్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న 9వ జోనల్ క్రీడా పోటీల ముగింపు వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థులు క్రీడల్లో అత్యుత్తమంగా రానిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సీవో విద్యారాణి, డీసీవోలు సమయ్య, ఉమామహేశ్వరి, బిక్షపతి, ప్రిన్సిపాల్ ఉమామశేశ్వర్, దేవి సునీల ప్రభ, వెంకటేశ్వర్లు, దేవిప్రసాద్, నజియా, ప్రభావతి, కలమ్మ, హేమ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి. బడే నాగజ్యోతి

కమలాపురంలో ఇంటింటా బిఆర్‌ఎస్ ప్రచారం



**మంగపేట అక్టోబర్16, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని కమలాపురంలో మొట్ట మొదటి సారిగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అదే విధంగా నిన్న ప్రవేశ పెట్టిన మెనిఫేస్టో పేద ప్రజలకు వరమనా న్నరు.

తెలంగాణా రాష్ట్రంలో 3వ సారి కూడా అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు నాగజ్యోతి. ఎన్నికల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మంచి జరుగుతు ందని నేను కూడా మీలాగే పేదింటి గిరిజన కుంటుంబంలో పుట్టిన పేదింటి ఆడ బిడ్డను అని నాకు పేదల కాష్టాలు ఏమిటో తెలుసునని అనేక కష్టాలు పడ్డానని తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అదే విధంగా తనను గెలిపిస్తే గ్రామ అభివృద్ధితో పాటు మండల అభివృద్ధికి ఈప్రాంత పేద ప్రజలతో పాలుపంచుకుంటా అని వారికి సహాయం చేస్తానని వారి అభివృద్ధికి పాటుపడతానని నాగజ్యోతి తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, గ్రామ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, జిల్లా రైతు బంధు సభ్యులు పచ్చా శేషగిరిరావు, బిఆర్‌టీయు జిల్లా ఇంచార్జి ఖుర్బాన్‌అలీ, మండల ఇంచార్జి తుమ్మ మల్లారెడ్డి, జిల్లా రైతు సభ్యులు లలితమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మీ, శిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, చల్లగురుగుల తిరుపతి, చిట్టిమల్ల సమ్మయ్య, డీజే రాజేష్, వసూరా ంనాయక్, చంద్రం, బాలక్రిష్ణ, పార్వతి, అనురాధా, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గోన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థిగా కొత్తూరి రవీందర్



**భూపాలపల్లి, అక్టోబర్16, ప్రభాతవార్త**
భూపాలపల్లి నియోజక వర్గం నుండి ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కొత్తూరి రవీందర్‌కు టికెట్ కేటాయిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అద్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్రంలోని 52 అసెంబ్లీ స్థానాలకు ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితాను విడుదల చేశారు. భూపాలపల్లి ఎంఎల్ఏ అభ్యర్థిగా టికెట్ కేటాయించినందుకు రాష్ట్ర కమిటీ అద్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. 93 శాతం కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీల తరపున ఉన్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని, టార్చిలైట్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఈ సందర్భంగా కొత్తూరి రవీందర్ నియోజక వర్గ ప్రజలను కోరారు.

## మృత కుటుంబాన్ని ఆదుకోవాలి



**భూపాలపల్లి, అక్టోబర్16, ప్రభాతవార్త**
విద్యుత్ ప్రమాదంలో మరణించిన కార్మికుడు కిరణ్ కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు బందు సాయిలు డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని టిఎస్ ఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం సాయిలు మాట్లాడుతూ ఈనెల 15న మోరంచపల్లి బ్రిడ్జి సమీపంలో విద్యుత్ మరమ్మతులు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిరణ్ అనే కార్మికుడు మృత్యువాతపడటం జరిగిందన్నారు. అతని కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అతని ప్రమాదంకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సాయిలు డిమాండ్ చేశారు.

## కార్మికుల కష్టాన్ని దోచుకుంటే ఊరుకోం

**కోల్‌బెల్ట్, అక్టోబర్16, ప్రభాతవార్త**
లాభాల వాటా ఇస్తామని సింగరేణి యాజమాన్యం చెప్పి కార్మికులను మోసం చేయటం అన్యాయమని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి సంస్థ లాభాల నుండి 32 శాతం వాటాను చెల్లిస్తున్నట్లు గతంలో ప్రకటించటం జరిగిందని అన్నారు. వాటాను కార్మికులకు చెల్లించాల్సి ఉండగా ఎన్నికల కోడ్ పేరుతో వాయిదా వేయాలని చూస్తుందని, ప్రకటించిన ప్రకారం కార్మికులకు వాటాను చెల్లించాలని డిమాండ్ చేశారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ



**గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామంలో సోమవారం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ వేడుకను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఇంతకు ముందే నిర్మించి ఉన్న ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా పురోహితుల వేదమంత్రాల నడుమ సోమవారం ఉదయం నిర్ణయించిన ముహూర్తానికి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. దీనికి సంబంధించి రెండు రోజులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహిస్తున్న పురోహితుల బృందం సోమవారం కూడా విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించిన పూజలు నిర్వహించి గ్రామస్తుల జయజయధ్వానాల మధ్య ఈ వేడుకను పూర్తి చేసారు. గ్రామ సర్పంచ్ పెనక రాంమూర్తి, భారతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులతో పాటు విశ్రాంత తహసిల్దార్ వెంకట్‌రెడ్డి, చింతలగట్టు సమ్మక్కసారక్క జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచారరథం ప్రారంభం



**గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
గంగారం మండలంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచార రథాన్ని ఆ పార్టీ నాయకులు సోమవారం ప్రారంభించారు. ములుగు ఎమ్మెల్యే, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఎంపిపి సువర్ణపాక సరోజనతో కలిసి సోమవారం మండలంలోని కోమట్లగూడెంలోని కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి ఈసం రమ, వైస్ ఎంపిపి ముడిగ వీరభద్ర, కార్యదర్శి కొమురయ్య, యూత్ అధ్యక్షుడు విజయ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తనిఖీలు సక్రమంగా నిర్వహించాలి

గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఎస్ఎస్టి సిబ్బందితో ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పంపించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గూడూరు మండలంలోని భూపతిపేట వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్‌పోస్టును సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి చెక్‌పోస్టు నిర్వహణ తీరును పరిశీలించారు. వాహనాల తనిఖీ వివరాలతో కూడిన రికార్డులను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎస్ఎస్టి అధికారులు, సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని వీడియోగ్రఫీ పర్యవేక్షణలో తనిఖీ చేయాలని, తనిఖీ వివరాలు, నగదు జప్తు వివరాలను నిర్దిష్ట ఫార్మాట్ ప్రకారం సంబంధిత అధికారుల ద్వారా రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని



తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి వేళ తనిఖీల సందర్భంగా తగిన జాగ్రత్తలు పాటించాల న్నారు. దసరా సెలవుల దృష్ట్యా వాహ నాలలో ప్రయాణించే వారికి ఇబ్బందులు కలగ కుండా తనిఖీలు చేపట్టాలని అధికారులు, పోలీస్ సిబ్బందికి సూచించారు. ఇదిలా ఉండగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు గోదాములను తనిఖీ చేసి నివేదికలు అందజేయాలని, ఫంక్షన్ హాల్స్ యజమానుల వివ రాలను కూడా పంపించాలని స్థానిక తహసిల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఫంక్షన్ హాల్స్‌లో ఏవైనా కార్యక్రమాలు నిర్వ హించు కోవడానికి ముందస్తు అను మతులు తీసుకు నేవిధంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాల కల్పనకు కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ అలివేలు, డిఎస్‌పి సత్యనారాయణ, ఎంసిసి నోడల్ అధికారిణి నర్మద, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, సిఐ ఫణిధర్, ఎస్ఐ రాణాప్రతాప్ పాల్గొన్నారు.

# హన్మకొండలో రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాన్ని కల్పిస్తున్నా మని పాలకులు చెబుతున్నప్పటికి కార్పొరేట్ స్థాయిలో ఉన్న మెడికల్ ఏజెన్సీలు, ల్యాబ్ యజమానులు కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రజలను నిలువు దోపిడి చేస్తూ హన్మకొండ నగరంలో మెడికల్ మాఫియా రెచ్చిపోతున్నప్పటికి ఈ దోపిడిని నివారించాల్సిన సంబందిత జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నామమాత్రపు తనిఖీలు చేస్తూ మెడికల్ మాఫియా నుండి నెల నెల మామూళ్లు తీసుకుంటూ నకిలీ మందుల విక్రయం జరుగుతున్నప్పటికి, అధిక ధరలకు ఎంఆర్‌పి కంటే అధిక రేట్లకు అమ్ముతున్నప్పటికి సంబందిత అధికారి చూసిచూడనట్లు వ్యవహరిస్తుండ టంతో హన్మకొండ నగరంలో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్ ఆసుపత్రులు, వాటి యాజమాన్యాలు అందులో పనిచేస్తున్న వైద్యులు రోగులకు అవసరం లేని టెస్టులు రాస్తూ వారు పంపించిన ల్యాబ్‌లలోనే టెస్టులు చేయించుకోవాలని వారి ఆసుపత్రుల్లో ఉన్న మెడికల్ షాపుల్లోనే మందులు దొరుకుతున్నాయని వారి ఆసుపత్రుల్లో ఉన్న మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేయాలని సూచనలు ఇస్తూ వారు రాసిన మందులు బయట ఎక్కడ దొరకకుండా జాగ్రత్తలు పడుతూ సామాన్య ప్రజల నుండి వేలకు వేల రూపాయలు అటు ఆసుపత్రి యాజమాన్యాలు, ఇటు మెడికల్ షాపు యజ మాన్యాలు, ల్యాబ్ యజమాన్యాలు యదేచ్ఛగా సామాన్య రోగులను నిలువు దోపిడి



చేస్తున్నాయి. విజృంభి స్తున్న విషపు జ్వరాల భారీన పడ్డ సామాన్యులు ప్రైవేటు ఆసుపత్రి అంటేనే జంకు తున్నారు. రోజు రోజుకు నగరంలో వందల కొద్ది వెలుస్తున్న కార్పొరేట్ ఆసు పత్రులు నిబంధనలకు విరు ద్ధంగా నడుపుతున్నప్పటికి వాటిపైన చర్యలు తీసుకోవడంలో విఫల మైనారనే వాదనలు వినిపిస్తు న్నాయి. మామూలు డీసీజ్ వచ్చిన వేల రూపాయల మందులు రాస్తూ సామాన్యుడి జేబుకు చిల్లులు పడే విధంగా డబ్బును దండుకుంటున్నారు. కాగా గత కారోనా కాలంలో ప్రజలను పీల్చి పిప్పి చేసిన విషయం విధితమే నగరంలో జరుగుతున్న విచ్చవిడిగా అమ్ముతున్న నకిలీ మందులపై నిఘా కొరవడటంతో మెడికల్ మాఫియా మరింత విజృంభిస్తూ సామాన్య ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నప్పటికి కళ్లుండి చూడలేని కబోదిలా మెడికల్ మాఫియాకు సహకరిస్తూ మెడికల్ షాపుల యజమాన్యాల నుండి నెల నెల మామూళ్లు వసూలు చేస్తున్నారనే సర్వత్ర ఆరోపణలు ఉన్నాయి. కాగా పై అధికారులు చొరవ చూపి హన్మకొండ నగరంలో మెడికల్ మాఫియా చేస్తున్న జీరో దందను అరికట్టాలని నిబంధనలకు విరుద్ధంగా టెస్టుల పేరా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్న ల్యాబ్‌లపై, కార్పొరేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని హన్మకొండ నగర ప్రజలు కోరుతున్నారు.

## నిఘాతో కూడిన తనిఖీలు నిర్వహించాలి

### : జిల్లా కలెక్టర్ శశాంక

నెల్లికుదురు, అక్టోబర్ 16,ప్రభాతవార్త



జిల్లాలో ఎన్నికల నేపద్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో నిఘాతో కూడిన తనిఖీలు నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబందిత అధికా రులకు సూచించారు. సోమవారం మండల కేంద్రానికి సమీపంలో నెల్లి కుదురు, తొర్రూరు, కేసముద్రం రోడ్ల కూడలి రామకృష్ణ క్రాస్ రోడ్డువద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...వాహానాల రాకపోకలను గమనించి రిజిస్టర్లో నమోదు చేసుకోవడంతోపాటు క్షుణంగా పరిశీలించాలన్నారు. ప్రతి వాహానాన్ని విడియాగ్రఫీతో తనిఖీ నిర్వహించి వాహనాల తనిఖీ సందర్భంగా జప్తు చేసిన డబ్బు,మద్యంతొపాటు పలు అంశాలను రికార్డు సమాచారాన్ని నిర్దిష్ట ఫార్మెట్‌లో రోజువారిగా ఆర్వోకు పంపించాలని సూచించారు. దసరా పండుగను పురష్కరించుకుని ప్రయాణీకులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతి వాహానాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సత్యనారాయణ,ఎన్నికల ఆర్వో ఆర్డీఓ అలివేలు,ఎంసిసి నోడల్ అధికారి నర్మధ,తహాశీల్దార్ కోడిచింతల రాజు, ఎంపిడిఓ శేషాద్రీతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నోడల్ అధికారులకు శిక్షణ తరగతులు

### -జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య అధ్యక్షతన ఎన్నికల నోడల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విధులకు సంబంధించి ప్రత్యేక నోడల్ అధికారులు నియమించి ఇప్పటికే పలు అంశాలపై శిక్షన తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలలో పోటీచేయు వివిధ పార్టీలకు సంబంధించి అభ్యర్థులు ప్రచార అనుమతుల కోసం ఎన్నికల సంఘం ఐటీ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వివిధ యాప్‌లను ప్రవేశపెట్టిందని, ఆ యాప్లపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సంబంధిత ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. అనంతరం జిల్లాలోని పాలకుర్తి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలలో పోలింగ్ బూత్‌ల పరిశీలన చేసి కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అట్టి నివేదికను వెంటనే తనకు సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రతి పనిని పారదర్శకంగా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాసహాయ ఎన్నికల అధికారి సుహాసిని, ఎన్నికల నోడల్ అధికారులు సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు కోసం కలిసికట్టుగా సహకరించాలి

గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త



మానుకోట ఎమ్మెల్యేగా మూడోసారి తన గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా కృషి చేయాలని, అందుకు తాను ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానని బానోతు శంకర్‌నాయక్ అన్నారు. హైదరాబాద్ ప్రగతిభవన్‌లో సోమవారం సిఎం కెసిఆర్ చేతుల మీదుగా బిఫామ్ పొందిన శంకర్‌నాయక్ మహబూబాబాద్‌కు తిరిగి వస్తు గూడూరు చేరుకున్న సందర్భంగా ఆరోజు రాత్రి మండల బిఆర్ఎస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో నర్సంపేట జాతీయ రహదారిపై ఉన్న మచ్చిమిట్ట గ్రామం వద్ద శంకర్‌నాయక్ రాక కోసం వేచి ఉన్న పార్టీ శ్రేణులు ఆయన రాగానే డోలు వాయిద్యాలు, మంగళహారతులు, నృత్యాలతో ఘనం స్వాగతం పలికారు. గూడూరుకు చేరుకున్న తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో శంకర్‌నాయక్ మాట్లాడుతూ అందరిని కలుపుకుపోవడంతో పాటు నాయకులను, కార్యకర్తలను కాపాడుకోవాల్సిన భాధ్యత తనపై ఉందన్నారు. కొంత మనస్తాపంతో ఇటీవల పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న స్థానిక నాయకులు కూడా కలిసి వస్తారని, వారిని మీ మధ్యకు తీసుకువస్తానని ఎవరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## శిశుసంరక్షణ చర్యలపై శిక్షణ కార్యక్రమాలు

మహబూబాబాద్, అక్టోబర్16, ప్రభాతవార్త



ఇంటి వద్ద పిల్లల సంరక్షణ, నవజాత శిశు సంరక్షణపై ఐదు రోజుల శిక్షణ తరగతులను జిలా కేంద్రంలోని ఐఎంఏహాల్ పత్తిపాకలో జిల్లా వైద్యాధికారి అంబరీష మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లవాడు పుట్టినప్పటి నుండి 15నెలల వరకు చిన్నపిల్లల్లో వచ్చే వ్యాదులు, సంరక్షణ చర్యలు, ఇంటివద్దనే ప్రసవం అయిన వారికి గృహసందర్శన ఏడుసార్లు చేయాలన్నారు. ఆసుపత్రిలో ప్రసవం అయిన వారికి ఆరుసార్లు గృహసందర్శన చేయాలన్నారు. ఈ సందర్శనలో పోషకాహారలోపం, రక్తహీనత ఏమైనా ఉన్నదా అనారోగ్య కారణాలు ఉన్నచో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో సంప్రదించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, కెవి రాజు, సక్కుబాయి, సరోజన, పద్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప లో పూజలు నిర్వహించిన సీతక్క

### ఈ నెల 18 రామప్పకు రాహుల్ గాంధీ రాక సభాస్థలిని పరిశీలించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క

**వెంకటాపూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాయలంలో కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్య దర్శి, ఎమ్మెల్యే సీతక్క సోమ వారం ప్రత్యేక పూజలు జరిపారు. ఈ నెల 18 న రాహుల్ గాంధీ, ప్రయాంక



గాంధీలు రామప్పకు వచ్చి, బహిరంగ సభలో ప్రసగించనున్నారు. సభ స్థలాన్ని ఆమె భూపాలపల్లి కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం దగ్గర పడుతుండగా, ప్రచారం కోసం రాహుల్ గాంధీ, ప్రయాంక గాంధీలు హాజరవుతున్నారని, ఈ బహిరంగ సభకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆమె వెంట వెంకటాపూర్ మండల, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.